సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
బుధవారం 02 జూలై 2025
వైఎస్ఆర్ కడప
పేజీలు - 08





# ఎర్రగుంట్ల చుట్టూ రింగ్



**జాతీయ రహదారి బైపాస్ రోడ్డుతో మారనున్న రూపురేఖలు**

**కడప నుండి ఎర్రగుంట్ల,ముద్దనూరు వరకు నాలుగు రోడ్ల జాతీయ రహదారి పనులకు గ్రీన్ సిగ్నల్**

**ఎర్రగుంట్ల, చిలంకూరు ముద్దనూరులకు బైపాస్ రోడ్డు**

**రూ.1180 కోట్ల జాతీయ రహదారి నిర్మాణానికి నిధులు విడుదల**

**భూ సర్వే నిర్వహించి మార్కింగ్ వేసిన జాతీయ రహదారి అధికారులు**

**ప్రత్యేక చొరవ చూపిన జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి**

ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:

ఎర్రగుంట్ల మండల, నగర పంచాయతీ రూపురేఖలు మారనున్నాయి. జాతీయ రహదారి రింగ్ రోడ్ తో బైపాస్ రోడ్డులతో ఎర్రగుంట్ల రూపురేఖలు ముఖచిత్రం పూర్తిగా మారనుంది. అతి త్వరలో జాతీయ రహదారి పనులు ప్రారంభం కానున్నాయి. ఈ రహదారి పనులు పూర్తి అయితే ఎర్రగుంట్ల రూపురేఖలు పూర్తిగా మారిపోయే అవకాశం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జమ్మలమడుగు నియోజవర్గ శాసనసభ్యులు చదివిరాళ్ల ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఎర్రగుంట్ల, ముద్దనూరు, కడప ప్రాంతాల మీదుగా నాలుగు లైన్ల జాతీయ రహదారికి కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ ఇప్పిచ్చే విధంగా కృషి చేశారు. ఇందుకుగాను కేంద్రం నుంచి జాతీయ రహదారి కడప నుంచి ముద్దనూరు, వరకు నిర్మాణం నిర్మాణం గాను రూ. 1180 కోట్ల రూపాయలు నిధులు కూడా మంజూరు చేయించారు. ఇప్పటికే జాతీయ రహదారి నిర్మాణ పనులకు భూ సర్వే పూర్తి చేసి మార్కింగ్ కూడా నేషనల్ హైవే అథారిటీ అధికారులు చేశారు. అతి త్వరలో పనులు కూడా ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**ఎన్నో ఏళ్ల నాటి కల నెరవేరే అవకాశం వచ్చింది.**

ఎర్రగుంట్ల మండలానికి పట్టణముకు బైపాస్ రోడ్డు ఏర్పాటు చేస్తే ప్రమాదం నివారణకు చెక్ పడే అవకాశం ఉందని తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శాసనసభ్యులు చదివిరాళ్ల ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఎర్రగుంట్ల మండలానికి, పట్టణానికి జాతీయ రహదారి ఉండాలని నిర్ణయించారు. అందులో భాగంగానే నాలుగు లైన్ల జాతీయ రహదారి మంజూరు చేయించారు. ఈ పనులు ప్రారంభమై పూర్తి అయితే ఎర్రగుంట్ల మండల రూపురేఖలు పూర్తిగా మారిపోయే అవకాశం ఉంది. పట్టణంలోకి ఒక భారీ వాహనం కూడా వచ్చే అవకాశం లేకుండా పోతుంది. బైపాస్ రోడ్డు ఏర్పడితే పెద్ద పెద్ద ..మిగతా 2పేజీలో

# ప్రశాంతంగా ముగిసిన ట్రిపుల్ ఐటీ ప్రవేశ కౌన్సిలింగ్

వార్త 2పేజీలో

**నేటి నుంచి గడప గడపకు.. లీడర్ టు క్యాడర్**

**కుప్పం నియోజక వర్గం తిమ్మరాజుపల్లిలో ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు**

**నేటి నుంచి నెల రోజుల పాటు కార్యక్రమం**

**ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అధిష్టానం స్పష్టమైన ఆదేశాలు**

**అతిక్రమిస్తే చర్యలు తప్పవు..**



# జనంలోకి.. అడుగులు

(కడప బ్యూరో - మేజర్‌న్యూస్)

టీడీపీ కీలక కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా జూలై 2 నుంచి నెల రోజుల పాటు గడపగడపకు కార్యక్రమాన్ని ప్రారంబించనుంది. దీనికి సంబంధించి పక్కా ప్రణాళికను ఇప్పటికే రూపొందించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఏడాది పూర్తయిన నేపథ్యంలో పాలనా పరంగా తీసుకున్న నిర్ణయాలు, ప్రజలకు చేసిన మేళ్లు, సంక్షేమం, అభివృద్ధి వంటి అనేక అంశాలను ప్రజలకు వివరించనున్నారు. ప్రజల పరంగా పార్టీ హవా తగ్గకూడదన్న వ్యూహాన్ని కూడా అమలు చేస్తున్నారు. ప్రతి విషయంలోనూ పార్టీని ప్రజలకు కనెక్షన్ కలిపి ఉంచేలా నిర్ణయం తీసుకున్నారు. లీడర్ నుంచి క్యాడర్ వరకు ఈ విజయయాత్రలో పాల్గొనాలని అధిష్టానం ఆదేశించింది. ఆ తరువాత గ్రామ, మండలస్థాయి క్యాడర్‌కు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేయాలని అధినేత చంద్రబాబు సంకల్పించారు. మంత్రి నారాలోకేష్ వీటికి సారథ్యం వహించనున్నారు. జూలై 2న కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాటు చేశారు. కుప్పంలోని శాంతిపురం మండలంలోని తిమ్మరాజుపల్లిలో బుధవారం ఉదయం 8:00 గంటల నుండి డోర్ టూ డోర్ క్యాంపెయిన్ లో సీఎం పాల్గొంటారని ఇప్పటికే షెడ్యూలు ఖరారైంది.

పాలనపరంగా టీడీపీకి ఏడాది పూర్తయినప్పటికీ.. పార్టీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆశిస్తున్న స్థాయిలో ప్రజల నుంచి ప్రభుత్వంపై రియాక్షన్ ఉండడం లేదు. నిజానికి చంద్రబాబు ఇప్పటికే చేయించిన సర్వేల్లో 80 శాతం సంతృప్తి ఉందని చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో నాయకులకు అంతే మొత్తంలో ప్రజల నుంచి వ్యతిరేకత ఉందన్న విషయం తరచుగా చర్చకు వస్తోంది. ప్రధానంగా ఎమ్మెల్యేల పనితీరుపై నెగెటివ్ రిపోర్టులు వస్తున్న నేపథ్యంలో దీనివల్ల పై స్థాయిలో ఎంత చేసినా.. రేపు ఎన్నికల సమయానికి ఇబ్బందులు తప్పవన్న అంచనాలు ఉన్నాయి. ప్రధానంగా మిగతా 2పేజీలో



# మహిళ దారుణ హత్య?



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని గుంత బజారుకు చెందిన ఒంటరి మహిళ హసీనా (46) అనుమానస్పద స్థితిలో మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ..మిగతా 2పేజీలో

## రెడ్‌బుక్ రాజ్యాంగానికి నిదర్శనం వైసిపి నేత

# ఇల్లు కూల్చివేయడమే



8లో

## ఇంటర్,డిగ్రీ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని మంత్రి నారా లోకేష్‌కి వినతి




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మం గారి మఠం మండలంలో ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యను అభ్య సిస్తున్న బాల బాలికలకు హాస్టల్ వసతిని కల్పించాలని స్థానిక శ్రీ వీర బ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్ర శేఖర్ బుధవారం నాడు విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్‌ని మంగళ గిరిలోని తన క్యాంపు కార్యాలయం లో కలిసి వారికి బ్రహ్మం గారి మఠంలో విద్యార్థులు హాస్టల్ లేక ఎదురు కుంటున్న సమస్యలు గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలంలో కేవలం పదవ తరగతి వరకు మాత్రమే హాస్టల్ వసతి కలిగి ఉందని ఇంటర్మీడియట్ డిగ్రీ చదివే విద్యా ర్థిని విద్యార్థులకు హాస్టల్ వసతి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని దూరం వెళ్లి చదవలేక మఠంలో హాస్టల్ వసతి లేక కొందరు విద్యార్థులు మధ్యలోనే చదువులు మానేస్తున్నారని కనుక బ్రహ్మంగారి మఠంలో డిగ్రీ ఇంటర్ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తే పేద విద్యార్థులు చదువుకొనుటకు అవకాశం లభిస్తుందని ఈ విషయాన్ని మంత్రివర్యులు నారా లోకేష్ కు వివరించాలని అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల తరలింపులో ఉన్న సమస్యల గురించి వివరించామని ఈ రెండు సమస్యల గురించి మంత్రివర్యులు విని చాలా సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా విద్యార్థులకు న్యాయం జరిగేలాగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# జనంలోకి.. అడుగులు!

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల వరకు వేచి చూడకుండా.. ఇప్పటి నుంచి సరిదిద్దుకునే ప్రయత్నా లు చేస్తున్నారు. దీనిలో భాగంగానే సంక్షేమ పథకాలపై అసంతృప్తి ఉన్నవారిని, పథకాలు అందని వారిని కూడా గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జ నంలోకి వెళ్లి తాము చేస్తున్న కార్యక్రమాలు చెప్పుకోవాలని చంద్రబాబు సూచిం చారు. అదేవిధంగా ఎమ్మెల్యేలకు-ప్రజల మధ్య గ్యాప్ పెరుగుతున్నదన్న సంకే తాలు బలంగా వస్తున్న నేపథ్యంలో ఈ గ్యాప్‌ను సాధ్యమైనంత త్వరగా తగ్గించే దుకు కూడా ప్రభుత్వ పరంగా పార్టీ ఈ చర్యలకు నడుంబిగించింది. కూటమి ప్రభు త్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటి ప్రచారం చేపట్టాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే కేబినెట్లోనే నిర్ణయించారు. కూటమి పార్టీల ఎమ్మె ల్యేలంతా ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో సాధించిన విజయాల్ని ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. కడప జిల్లాలో కడప, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు అసెంబ్లీ స్థానాల నుంచి టీడీపీ, జమ్మలమడుగులో బీజేపీ ఎమ్మెల్యే లు గెలుపొందారు. ఇందులో ఇరువురు ఎమ్మెల్యేల పనితీరుపై ఆయా నియోజక వర్గాల ప్రజలు 75 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేయగా, ఇరువురు ఎమ్మెల్యే లు మాత్రం తమకు అందుబాటులో ఉండటం లేదనే అభిప్రాయాన్ని ప్రజలు వెల్ల డించారు. ఇదే విషయం సర్వే సంస్థలు బయటపెట్టాయి. వాస్తవానికి క్షేత్ర స్థాయిలో చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్‌కు ఉన్న పేరు గ్రాఫ్ వరంగా చూసుకుంటే పెరిగింది. కానీ, ఎన్నికల విషయానికి వస్తే.. చంద్రబాబును చూసి వేసే వారికంటే.. కూడా నాయకులను చూసి ఓటేసేవారు పెరుగుతారన్న అంచ నా ఉంది. ఈ నేపథ్యంలోనే స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలను యాక్టివ్ చేసే కార్యక్ర మాన్ని శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా నాలుగు రోజుల క్రితం అధినేత చంద్రబాబు టీడీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి ఎమ్మెల్యేలను సున్నితం గా హెచ్చరించారు. 2029 ఎన్నికలే టార్గెట్‌గా పని చేయాలని, మీరు మారక పోతే నేనే మారుస్తా అంటూ వార్నింగ్ ఇచ్చారు. ఈ క్రమంలోనే గడపగడపకు కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా కార్యాచరణ సిద్ధం చేశారు. గడపగడపకు తిరిగే నాయకులు.. కేవలం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలే కాకుండా. తమ నియోజకవర్గం పరిధిలో ఏడాది కాలంలో చేసిన ప్రగతిని కూడా వివరించాలనేది ప్రధాన కాన్సెప్టు. అదేవిధంగా ప్రజలతో తమకు ఉన్న సం బంధాలను మెరుగు పరిచేందుకు కూడా దీనిని వినియోగించుకోనున్నారు. మొత్తంగా జూలై 2 నుంచి నెల రోజుల పాటు నాయకులు ఇంటింటికి వెళ్లాలని, రాష్ట్రంలో కొత్త మార్పు దిశగా టీడీపీ అడుగులు వేస్తోంది.

**కుప్పంలో ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు..**

డోర్‌టుడోర్ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నేడు ప్రారంభించ బోతున్నారు. కుప్పం ఎమ్మెల్యేగా ఉన్న చంద్రబాబు తన నియోజకవర్గం నుంచే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం షెడ్యూల్, టైమ్ కూడా ఖరారైంది. జూలై 2న కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పా టు చేశారు. కుప్పంలోని శాంతిపురం మండలంలోని తిమ్మరాజుపల్లిలో బుధ వారం ఉదయం 8:00 గంటల నుండి డోర్ టూ డోర్ క్యాంపెయిన్ లో సీఎం చంద్రబాబు పాల్గొంటారని ప్రభుత్వం ప్రకటించింది. దాదాపు మూడు గంటల పాటు సాగే ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు స్వయంగా ఇంటింటికీ వెళ్లి తమ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో పాటు కుప్పంలో ఎమ్మెల్యేగా తాను చేపట్టిన కార్యక్రమాల్ని సైతం ప్రజలకు వివరిస్తారు.

# ఎర్రగుంట్ల చుట్టూ రింగ్

(మొదటి పేజీ తరువాయి)

వాహనాలు ట్యాంకర్లు లారీలు టిప్పర్లు అన్ని బైపాస్ రోడ్డు ద్వారా పోయే అవకాశం ఉంది. అందువల్లనే ఈ నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణానికి ఎర్రగుంట్ల పట్టణ ప్రజలు మండల ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారు.

**రూ.11 80 కోట్ల రూపాయలు నిధులు మంజూరు**

కడప నుంచి ఎర్రగుంట్ల మీదుగా ముద్దనూరు వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి పనులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నేషనల్ హైవే అథారిటీ వారు రూ.1180 కోట్లు మంజూరు చేశారు. ఆ మేరకు పనులను కూడా నేషనల్ హైవే అథారిటీ అధికారులు చేపట్టారు. ఇప్పటికే ముద్దనూరు నుంచి తాడిపత్రి వరకు నాలుగు నెలల రహదారి పూర్తి కావచ్చాయి. ఇక ఎర్రగుంట్ల వరకు ఈ పనులు పూర్తయితే ప్రయాణం సాఫీగా జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు.

**ఎర్రగుంట్ల బైపాస్ ఇలా**

కడప నుంచి ఎర్రగుంట్ల మీదుగా ముద్దనూరు వరకు ఏర్పాటు అయ్యే నాలుగు లైన్ల జాతీయ రహదారి బైపాస్ రోడ్డు ఏర్పాటు కానుంది. ఎర్రగుంట్ల పట్టణం లో ముద్దనూరు రోడ్డులోని సుంకులమ్మ దేవాలయం నుంచి జాతీయ రహదారి వలస పల్లె వంక మీదుగా వేంపల్లి రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపం నుంచి కడప రోడ్డు వరకు కలవనుంది. అలాగే చిలంకూరు గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపములో నుంచి పొలాల మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి సమీపం మీదుగా వచ్చి ఎర్రగుంట్ల రోడ్డులో బైపాస్ రోడ్డు కలవనుంది .దీంతో ఈ బైపాస్ రోడ్డు పనులు పూర్తయితే ఎర్రగుంట్ల పట్టణం మండలం లో భారీ వాహనాలు బైపాస్ రోడ్డు ద్వారా పోతాయి. దీనివల్ల ప్రమాదాల కూడా చెక్ పడే అవకాశం ఉందని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

**ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ**

ఎర్రగుంట్ల పట్టణ మండల మీదగా బైపాస్ రోడ్డు జాతీయ రహదారి ఏర్పాటుకు జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ చూపా రు. కేంద్ర ప్రభుత్వం మంత్రిత్వశాఖలతో మాట్లాడే కడప నుంచి ముద్దనూరు వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపారు





.అందులో భాగంగానే నిధుల ను కూడా నేషనల్ హైవే అథా రిటీ డిపార్ట్మెంట్‌కు సుమారు రూ. 1180 కోట్లు రూపాయ లు నిధులను ఈ నేషనల్ హై వే ఏర్పాటుకు మంజూరు చేయించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై నేషనల్ హైవే అథారిటీ అధికారి విశ్వనాథ్ ను సూర్యా ప్రతినిధి వివరణ కోరగా ముద్దనూరు ఎర్రగుంట్ల కడప మీదుగా బైపాస్ రోడ్డుతో నాలుగు లైన్ల జాతీయ రహదారి మంజూరు అయిందన్నారు. అందుకు సంబంధించి రూ. 1180 కోట్ల రూపాయలు నిధులు కూడా విడుదల చేసింది న్నారు. నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణ పనులకు మార్కింగ్ కూడా వేసినట్టు తెలియజేశారు. త్వరలో పనులు కూడా ప్రారంభిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

## నివాళులర్పించిన ఆదిత్య రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం చెన్నారెడ్డిపేట గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి కుమారుడు రవీంద్రారెడ్డి అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి దేవ సాని ఆదిత్య రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయనతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసిం హులు, జిల్లా మేధావుల ఫోరం ఎగ్జిక్యూటివ్ నెంబర్ గాజులపల్లె రవిచం ద్ర రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పుల్లారెడ్డి,చాపాటి సాయి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ దారుణ హత్య ?

**దుర్వాసన రావడంతో పోలీసులకు స్థానికులు సమాచారం**

(మొదటి పేజీ తరువాయి)

మేరకు హసీనా అనే మహిళ పట్టణంలోని వివేకానంద పాఠశాల సమీపంలో నివసిస్తుంది. హసీనా కువైట్ నుంచి వచ్చి ఇక్కడే వివాహం చేసుకోకుండా ఒంటరిగా ఉంటూ వడ్డీలకు డబ్బులు ఇచ్చేదని సమాచారం.హసీనా నివాసం నుంచి దుర్వాసన వస్తున్నడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సీఐ చాంద్ భాషా,ఎస్ఐ నారాయణలు సంఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పరిశీలిం చారు.హసీనా మృతదేహం పై గొంతు, చేతులపై రక్త గాయాలు ఉండడంతో హసీనాను ఎవరైనా హత్య చేశారా? అని అనుమానం రేకెత్తింది. హసీనా మృతదేహం దుర్వాసన వస్తున్నడంతో దాదాపు నాలు గు, ఐదు రోజులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హసీనా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ తరలించినట్లు తెలిపారు. షబ్బీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వైసీపీ విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీగా రాయుడు



చాపాడు మేజర్ న్యూస్: వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మంగళవారం 30మంది సభ్యులతో జిల్లా కమిటీని నియమించింది,ఈ కమిటీలో చాపాడు మండలం పెద్ద చియ్యపాడు గ్రామానికి చెందిన రాయుడును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం వైసీపీ కడప జిల్లా విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీగా నియమించినందుకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డికి రాయుడు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల యొక్క సమస్యల పైన ఎప్పుడు పోరాడుతూనే ఉంటానని రాయుడు తెలిపారు.

## పేద ప్రజల సంక్షేమమే నా లక్ష్యం

**ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**



మైదుకూరు మేజర్ న్యూస్: పేద ప్రజల సంక్షేమమే నా లక్ష్యమని పేద ప్రజల అభివృద్ధికి నేనెప్పుడూ పాటుపడుతుంటానని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని జాండ్లవరం వీఆర్వో కాలనీకి చెందిన సంబటూరు కరుణాకర్ కు మార్తె తేజ వర్ధిని వెన్నెముక సమస్యతో బాధపడు తున్న విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే పుట్టా సుధా కర్ యాదవ్ తేజ వర్ధినికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ. 2,50,000ను ఇప్పించటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, అలాగే వారి సంక్షేమమే తమ ధ్యేయమని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి డబ్బులు రావడానికి సహకరించి పుట్టా సుధాకర్ యాదవ్‌కు తేజ వర్ధిని తల్లిదండ్రులు కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ జిల్లా విద్యార్థి ఉపాధ్యక్షుడిగా బోరెడ్డి శ్రీకాంత్ రెడ్డి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** యర్రగుంట్ల మండల పరిధిలోని పెద్దన పాడు గ్రామానికి చెందిన బోరెడ్డి శ్రీకాంత్ రెడ్డిని కడప జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడిగా నియమించబడ్డాడు. ఈ మేరకు వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం నుంచి నియామక పత్రాలు వచ్చినట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ హోదా కల్పించడం రెండవసారి అని తెలిపారు. తన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని జిల్లా విద్యార్థి ఉపాధ్యక్షుడు బోరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు సహకరించిన పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్ రెడ్డికి పార్లమెంట్ సభ్యులు వై యస్ అవినాష్ రెడ్డి, మాజీ శాసనసభ్యుడు డాక్టర్ మూలే సుధీర్ రెడ్డిలకు ధన్యవాదాలు చెప్పారు.

## వక్ఫ్ ఆస్తులకు రక్షణ కల్పించాలి

### ఎం.ఆర్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ దస్తగిరి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ దర్గా, మస్జిద్ స్థలాలను కబ్జాదారులు కబ్జా చేస్తున్నారని మైనారిటీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం కడప నగరంలో అన్యాక్రాంతమైన వక్ఫ్ స్థలాలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులు కబ్జా కు గురవుతున్నా జిల్లా యంత్రాంగం, రెవిన్యూ, సర్వే, రక్షణ మొత్తం అధికారులు ఏమీ తెలియనట్లుగా ఏమీ జరగనట్లుగా చోద్యం చూస్తూ కబ్జాదారులకు సహకరిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. కడప నగరంలో అతి విలువైన వక్ఫ్ ఆస్తులకు వక్ఫ్ బోర్డు అధికారులు సూచిక బోర్డును ఏర్పాటు చేసినా కూడా రక్షణ కల్పించలేక ఉన్నారని చెప్పారు.పైగా కబ్జాదారులు వివిధ రూపాలలో మతాలను, కులాలను అడ్డుపెట్టుకొని కబ్జాకు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కడప పాత బస్టాండ్ బురోద్దీన్‌షా దర్గా స్థలం, కడప మున్సిపల్ గ్రౌండ్ కరెంట్ ఆఫీస్ ఎదురుగా హజ్రత్ అక్బారుల్ల షా ఖాద్రి ,దర్గా కు సంబంధించిన స్థలం, బిల్తప్ సర్కిల్ నందు మధ్య ఖాన్ మజీద్ స్థలం లో బోర్డులు నాటారన్నారు.అలాగే జిల్లా కోర్టు ఎదురుగా రోషన్ మనోవర్ మజీదు కు సంబంధించిన స్థలాలలో వక్ఫ్ బోర్డు లు ఏర్పాటు చేసిందని తెలిపారు.పై స్థలాలన్నీ వక్ఫ్ గెజిట్లో కూడా ఉన్నాయని ముఖ్యమంత్రి, మైనార్టీ మంత్రి, వక్ఫ్ బోర్డు చైర్మన్ ప్రకటనలు మాత్రం చేస్తున్నారని, రక్షణ కల్పించిది మాత్రం శూన్యం అన్నారు. కబ్జాదారులకు కోర్టుల భయం కూడా లేదన్నారు.సమస్య కోర్టుల్లో ఉండగా ఇరువర్గాలు ఫీల్డ్ మీ దిగి పోకూడదని అయినా కూడా కబ్జాదారులు వెళుతున్నారన్నారు. పైగా కోర్టులకు వెళుతున్నారు. కబ్జాదారులపై ప్రభుత్వం, అధికారులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుని వక్ఫ్ భూములకు రక్షణ కల్పించి ముస్లిం మైనార్టీలకు భరోసా కల్పించాలని ఆయన కోరారు

## పంటల బీమా గోడపత్రిక ఆవిష్కరణ



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారి మఠం మండలం సోమిరెడ్డి పల్లె పంచాయతీ పరిధిలోని సోమిరెడ్డి పల్లె-1 రైతు సేవా కేంద్రంలో మంగ్లవారం పోరు మామిళ్ల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీధర్ రెడ్డి పంటల భీమా గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఖరీఫ్ పంట కాలంలో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ద్వారా ఎంపికైన పంటలకు కట్టాలని తెలిపారు. పంట ధ్రువీకరణ పత్రం కొరకు రైతు సేవా కేంద్రాలను సందర్శించి రైతు సేవ కేంద్రం అధికారుల దగ్గర నుంచి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ నాయకులు రామ్మోహన్ ,హర్షవర్ధన్, సాయికుమార్, ఫ్యూచర్ జర్నలి ఇన్సూరెన్స్ అధికార ప్రతినిధి తరుణ్ పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా వైద్యాధికారులకు సన్మానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ప్రపంచ డాక్టర్స్ డే సందర్భంగా కడప జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు డాక్టర్స్ అందరికీ ఆఫీసులో పనిచేస్తున్న ఉద్యోగస్తులు గౌరవ సూచికంగా సన్మానం చేశారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు ను, అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లక్ష్మీ నరసయ్య ను సన్మానించారు. అలాగే డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ని, డాక్టర్ ఏ నాగ శశి భూషణ రెడ్డి ఎన్.హెచ్.ఎంను, డాక్టర్ రవి బాబు జిల్లా ఎయిడ్స్ అం డ్ లెప్రసీ అధికారి, వెంకట చంద్రారెడ్డి, డాక్టర్ రమేష్, డాక్టర్ ప్రీతిలను జిల్లా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని హెల్త్ ఎజుకేటర్స్ కి జీవో నెంబర్ 64 తేదీన 03.06.25 ప్రకారము వారి యొక్క హోదా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గా హోదా మార్చారని డిఎంహెచ్వో నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఇకనుంచి హెల్త్ ఎడ్యుకేటర్స్ అందరూ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ గా పిలవబడతారని తెలిపారు. డిపార్ట్మెంట్ లోని అన్ని క్యాడర్లు కలిసి సంయుక్తంగా ఆరోగ్య రంగాన్ని బలోపితం చేసి ప్రజలకు మంచి ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టరు నాగరాజు తెలియచేసారు. ఈ కార్యక్రమము లో ఎపిడమాలాజిస్ట్ ఖాజామొహిద్దీన్, డెమో భారతి, డిప్యూటీ డెమో రమణమ్మ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులకు పింఛన్లు పంపిణీ




**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ అందిస్తున్న పెన్షన్లను మంగళవారం ఉదయం మండల పరిధిలోని గ్రామాలలో ఎంపీడీవో వెంకటరమణయ్య, ఆధ్వర్యంలో ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో కమిషనర్ శేషఫణి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు కేటాయించిన వార్డులలో పింఛన్దారులకు ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ అందజేశారు. వృద్ధాప్య వితంతు, వికలాంగు, చేనేత, డప్పు కళాకారులు అందరికీ పింఛన్ డబ్బులను అందజేశారు.

## నాగులపల్లిలో పొలం పిలుస్తుందిరా కార్యక్రమం




**చాపాడు, మేజర్‌న్యూస్:** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పొలం పిలుస్తుంది రా కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ కృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ఖాదర్పల్లి మరియు నాగులపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది రా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఏడిఏ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే పథకాలు గురించి, వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న కార్యక్ర మాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని దేవి పద్మలత, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ గ్రామ సహాయకుడు గిరిధర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## పత్తి పంటలో రైతులకు సూచనలు సలహాలు

### లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్




**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని కామసముద్రం, మరియు రామాపురం గ్రామాలలో మంగళవారం,పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో భాగంగా ఖరీఫ్ లో సాగు చేసిన ప్రత్తి పంటను మండల వ్యవసాయ అధికారి రమేష్ క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. వ్యవసాయధికారి రమేష్ మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసిన ప్రత్తి పంటలో యాజమాన్య చర్యలు చేపట్టాలని ఆయన రైతులకు తెలిపారు. అలాగే ప్రత్తి పంట ప్రస్తుతం 30 నుండి 60 రోజుల దశ లో ఉందని ఈ సమయంలో రసంపీల్చే తామర పురుగు ఉధృతి మరియు పేనుబంక ఉన్నట్లు ఆయన గుర్తించారు. ఈ తామర పురుగు రసంపీల్చేయడం వల్ల ఆకుముడత వస్తుంది. దీని నివారణకు వేపానూనె 1500పీపీఎం కలది 5ఎంల్, లీటర్ నీటికి లేదా ఫిప్రోనిల్ 2ఎంల్, లీటర్ నీటికి లేదా తాయోమితక్సన్ 0.2 గ్రామ్, లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి అలాగే పెనుబంకా ఉధృతి గమినిచ్చినట్లయితే 5%వేపాకషాయని లేదా పిప్రోనిల్ 2ఎంల్, లీటర్ నీటికి లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 ఎంల్, లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే గులాబీ రంగు పురుగు ముందు జాగ్రత్త చర్యగా ప్రత్తి పంటలో ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలు అమర్చడం ద్వార మగ పురుగును ఆకర్శించి తదుపరి సంతతిని నివారించవచ్చు అని రైతులకు వివరించారు. ఒకవేళ గులాబీరంగు పురుగు ఉధృతి గమనించినట్లయితే లీటర్ నీటికి 5ఎంల్, వేపనూనెను లేదా ప్రొఫైనోఫోస్ 2ఎంల్, లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని రైతులను సూచించారు. అలాగే రామాపురం గ్రామంలో దాదాపుగా 120 ఎకరాలలో మినుము పంట నెల రోజుల సాగులో ఉందని అసిఫేట్ 1.5 గ్రాములు లీటరు నీటికి మరియు 19:19:19 2గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకావాలని రైతులకు ఆయన తెలియచేశారు.ఈ కార్యక్రమంలో కామసముద్రం రైతు సేవ కేంద్రం ఇంచార్జి హరిత కుమారి, రైతులు పాల్గొన్నారు.

## మన ఆరోగ్యంముగా జీవించాలంటే మన చేతుల్లోనే ఉంటుంది..!

### తొట్టిగారి పల్లె వైద్య అధికారి వినయ్ కుమార్



**బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్:** మన ఆరోగ్యంముగా జీవించాలంటే మన చేతుల్లోనే ఉంటుంది అదేవిధంగా పరిసరాలు పరిశుభ్రంగా లేకున్న అనారోగ్య బారిన పడవలసిందేఅని తొట్టిగారి పల్లె వైద్య అధికారి వినయ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమన ము ఆరోగ్యమూగ జీవించాలంటేమన చేతుల్లోనే ఉందని ఆయన అన్నారు. మండలంలోని బయన పల్లెలో మంగళవారం డెంగ్యూ నివారణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో లార్వాపై ఇంటింటి సర్వే నిర్వహించి గ్రామంలోనిప్రజలుమినరల్ నీళ్లు అదేవిధంగా కాచి వడగట్టి త్రాగాలి అన్నారు. కూలర్లలో నీటిని ప్రతి రోజు మార్చాలి. పాత టైర్లు, టెంకాయ చిప్పలలో, రోలల్లో నీటిని నిల్వ ఉంచడం మంచిది కాదని వాటి వల్ల జరుగు అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ, దోమలను నియంత్రిస్తే జ్వరాలను అరికట్టవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలను వాడాలన్నారు. అనంతరం పాఠశాలను దర్శించి, భోజనాలను పరిశీలించారు. వారికి శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తొట్టిగారిపల్లె హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ రావు, హెడ్మాస్టర్ రేచల్ రాణి, సూపర్వైజర్ వెంకటమ్మ, ఏఎన్ఎం గంగాదేవి, ఆశాలు పాల్గొన్నారు.

# జీఓ 110 ప్రకారం తమకు వేతన న్యాయం చేయండి

**మంత్రి లోకేష్ బాబుకు విన్నవించిన గెస్ట్ ఫ్యాకల్టీలు**

**న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి లోకేష్ బాబు**




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** జీఓ 110 ప్రకారం తమకు వేతన న్యాయం చేయాలని విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుని, ట్రిపుల్ ఐటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీలు కోరారు. ఆ మేరకు మంగళవారం ఉండవల్లిలోని ప్రజాదర్బార్ లో మంత్రిని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. 2018 ఏడాదిలో కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన తమకు, అప్పటి నుంచి అన్యాయం జరుగుతోందన్నారు. అన్నింటిలో అర్హత సాధించి ఉద్యోగం సంపాదించిన, అప్పటి అధికారులు తమకు గెస్ట్ ఫ్యాకల్టీ హోదా ఇచ్చి, గొంతు కోసారని, ప్రస్తుతం ఆ అధికారులు ఉన్న న్యాయం జరగడం లేదన్నారు. గత ప్రభుత్వం అనేక రకాల ఇబ్బందికి గురి చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా తమకు న్యాయం జరగడం లేదని మంత్రి ముందు వాపోయారు. తమ తర్వాత రిక్రూట్మెంట్ అయిన అధ్యాపకులకు జీఓ 110 ద్వారా నెలకు రూ. 35 నుంచి రూ. 39 వేలు వేతనం కల్పిస్తున్నారన్నారు. తమకు మాత్రం రూ. 25 వేలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి స్పందించి త్వరలోనే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హుస్సేన్, అధ్యాపకులు లోకనాధ్, మణికిరణ్, నారాయణ, సునిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కోమన్నూతల హైస్కూలును సందర్శించిన అధికారులు

**సూర్య కథనానికి స్పందన**



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని కోమన్నూతల హైస్కూల్ లో రుచిపచ్చిలేని వంటలు తినలేమంటున్న విద్యార్థుల సమస్యలు వెంటనే స్పందించి మంగళవారం ఎంఈఓ 1 శ్రీనివాసన్ రెడ్డి, ఎంఈఓ 2 బలరామకృష్ణ హైస్కూల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై పలు పత్రికలో వెలువడిన వార్తకు అధికారులు వెంటనే స్పందించారు. ఎంఈఓ లు, హెచ్ఎం, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకొని ఇకనుండి ఇటువంటి సమస్యలు రావని విద్యార్థులకు హామీ ఇచ్చారు. అలాగే తరగతి గదుల్లో పరిశుభ్రత వంటి సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో లింగాల ఎంఈఓలు స్వయంగా పాఠశాలను పరిశీలించి తనిఖీలు నిర్వహించారు. అలాగే అధికారులు మధ్యాహ్న భోజనాన్ని తాము స్వయంగా విద్యార్థులతో కలసి కూర్చొని భోజనం చేశామని వారు అన్నారు. అలాగే ఇకపై అలాంటివి జరగకుండా శుభ్రంగా రుచికరంగా వంటలు చేస్తాం అని వంటలు రుచి, శుభ్రత అంశాలపై వంటవారికి నోటీసులు ఇచ్చామని, వారు కూడా లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారని వారు తెలిపారు. అలాగే విద్యార్థుల గదులలో పరిశుభ్రత గురించి స్వయంగా ప్రతి రూము చెక్ చేసి శుభ్రత గురించి స్వీపర్ తో మాట్లాడుతూ మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో మన పాఠశాలను కూడా అంతే పరిశుభ్రతంగా ఉంచుకోవాలని ఆమెకు వివరించారు. అలాగే ఆమెను మందలించారు. అలాగే తరగతుల గదుల్లో ఉన్న ఇటుకలు, కర్రలు, డ్రమ్ములు మొదలైన వాటిని పూర్తిగా తొలగించి శుభ్రం చేయడం జరిగిందని అధికారులు అన్నారు. విద్యార్థులు ఇక నుండి ఎటువంటి పాములు, తేళ్లు, జెర్రెలు, రాకుండా ఉంటాయని క్లాస్ రూమ్ శుభ్రంగా ఉందని విద్యార్థులు అన్నారు. అలాగే బాత్రూం వెనుక సైడ్ గుంతలు కూడా పూడిపిస్తామని అధికారులు తెలిపారు. ఈ సమస్యను మొదటిసారి వచ్చిన లోపంగా పరిగణించి సంబంధిత వంటవారిని మరియు స్వీపర్లను మందలించామని ఇకపై ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని వారు అన్నారు. ఈ విషయాలన్నింటిని పై అధికారులకు నివేదిక రూపంలో పంపించినట్టు ఎంఈఓ లు తెలిపారు. పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థికి ఉత్తమ వసతులు కల్పించాలన్నదే మా లక్ష్యం. అని తెలిపారు. పత్రికల ద్వారా వెలువడిన సమస్యలను మేం స్వాగతిస్తాం. అవి పరిష్కారానికి మా వంతు సహకారం మేము చేస్తామని ఎంఈఓ లు, తెలిపారు.

# డా. రవిశంకర్‌కి ఘన సన్మానం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** జనసేన సీనియర్ నేత డా. దాసరి రవిశంకర్ ని ఆయా మండలాల నాయకులు ఘనంగా సన్మానించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వేంపల్లెలోని డా. రవిశంకర్ ఆస్పత్రిలో శాలువ కప్పి, డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. గత 30 ఏళ్ల నుంచి తన వైద్య వృత్తి ద్వారా సేవలు అందిస్తున్న రవిశంకర్ ని అభినందించారు. అలాగే రాజకీయ పరంగా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని, నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయచంద్ర, రమేష్ కుమార్ రెడ్డి, చెన్నక్రిష్ణారెడ్డి, లక్ష్మినారాయణ రెడ్డి, శివకృష్ణ, నారాయణ, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్, చార్టెడ్ అకౌంటెంట్స్‌కు ఘన సన్మానం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక రోటరీ క్లబ్ నందు మంగళవారం ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు గజ్జల వెంకటేశ్వర రెడ్డి సెక్రెటరీ షేక్ బాబా రోటరీ క్లబ్ కార్యవర్గం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే మరియు చార్టెడ్ అకౌంటెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన రోటరీ 3160 డిస్టిక్ గవర్నర్ సాధుగోపాలకృష్ణ 2025 26 పినాకిని జోన్ అసిస్టెంట్ గవర్నర్ కె.వి మురలీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి అన్న నానుడిని అక్షర సత్యం భావిస్తూ ప్రాణాలను కాపాడుతూ సమాజానికి సేవ చేస్తున్న వైద్యులను గౌరవించుకోవడము చాలా ఆనందదాయకమని అలాగే ఆర్థిక నియమాలను క్రమబద్ధీకరిస్తూ సమాజ శ్రేయస్సు కోసం ఆర్థిక విధానాలను పరిపూర్ణంగా సమాజానికి అందజేసే చార్టెడ్ అకౌంట్ ని కూడా సత్కరించుకోవడం సముచితమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ట్రెజరర్ దొంతు బాలాజీ లు మరియు ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ కార్యవర్గ సభ్యులు అందరూ డాక్టర్లు జి రాజా రామ్మోహన్ రెడ్డి లక్ష్మీ నరసయ్య అక్షిత్ నాగార్జున వీ నరసింహారెడ్డి చాందిని బేగం సుజాత హరిత రేష్మ చార్టెడ్ అకౌంటెంట్లు సాధు గోపాలకృష్ణ నాగేళ్ల కృష్ణమూర్తిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రొటీరియన్స్ ఫాస్ట్ ప్రెసిడెంట్ గుర్రం రామకృష్ణ మహమ్మద్ అయూబ్ ఖాన్ మురుకుటి సూర్యనారాయణ రెడ్డి తిరుమల బాల సూర్యారావు ఏ పెంచలయ్య మాజీ కార్యదర్శి జి శ్రీధర్ శర్మ జాయింట్ సెక్రెటరీ ఖాదర్ బాషా సార్జెంట్ అటామ్స్ మహబూబాషా మీ టౌన్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఉట్టి తిరుపతయ్య జమ్మలమడుగు రోటరీ క్లబ్ సభ్యులు ఆర్యవైశ్య సభ రిటైర్లు వస్త్ర వ్యాపారుల కార్యవర్గ సభ్యుడు డీకే సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## చెన్నూరు సిహెచ్‌సిలో డాక్టర్స్ డే



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన డాక్టర్లతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు హరీష్,శివ,శిరీష,ఇర్షాద్, హర్షిత, చందన, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిరెడ్డిపల్లెలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని యస్.మైదుకూరు మండలంలోని ఆదిరెడ్డిపల్లె మరియు తిప్పిరెడ్డిపల్లె రైతు సేవా కేంద్రం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం మండల వ్యవసాయ అధికారి పాల్గొని రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం అమలు గురించి వివరించడం జరిగింది.లూజు విత్తనాలను రైతులు ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని తెలిపారు.జింక్ సల్ఫేట్, జిప్సం 50% సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగు తుందని తెలిపారు. అలాగే వచ్చే ఖరీఫ్ సీజన్ కి సంబంధించి అందరు పంటలు వేసిన తర్వాత మీ యొక్క రైతు సేవ కేంద్రంలో పంట నామోదు తప్పనిసరిగా చేయించుకోమని రైతులకు సూచించారు . మరియు ఇతర పథకాల గురించి రైతు సేవా కేంద్రం అందించే సేవాల గురించి వివరించారు.వరి నారు నాటుటకు వారం రోజుల ముందు సెంటు విస్తీర్ణముకు 160 గ్రాములు చొప్పున కార్బోఫురాన్ గుళికలు వేసుకోవడం వలన రసం పీల్చు పురుగులు, ఉల్లికోడు, కాండం తొలుచు పురుగులను నివారించ వచ్చని ...అలాగే కాలి బాటలు,నారు కొసలు తుంచి నాటడం, గట్ల వెడల్పు పెంపు, జింక్,పొటాష్ వాడకం, నత్రజని సమతుల వాడకం వంటి అంశాలపై రైతులకు వివరించడం జరిగింది. అలాగే.80% సబ్సిడీ పై కిసాన్ డ్రోన్ పంపిణీ వంటి ప్రయోజనాలు వివరించడం జరిగింది. కె వి కే, శాస్త్రవేత్తలు అరటి, పసుపు పంటల్లో వచ్చే చీడపీడల గురించి వాటి నివారణ చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఈ.బాల గంగాధర్ రెడ్డి, కేవికె శాస్త్రవేత్తలు బాలకృష్ణ, క్రాంతి కుమారి మరియు రైతు సేవా కేంద్రం సహాయకులు పాల్గొన్నారు.

# టేకూరుపేట హాస్టల్‌ను పునరుద్ధరించండి

**నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు**



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలంలోని టేకూరుపేట గ్రామంలో గత కాలంలో 50 లక్షల రూపాయల నిధులతో హాస్టల్ నిర్మించి ఉన్నారని, 17 గ్రామాల నుండి దాదాపు 435 మంది విద్యార్థులు ఇక్కడ హైస్కూల్ హై స్కూల్ లో చదువుతున్నారు. కొన్ని సంవత్సరాలు నడిపి తర్వాత మూసి వేయడం ఎంతవరకు సమంజసం అని నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాదరావు పేర్కొన్నారు. ప్రతినిత్యం విద్యార్థులు స్కూలుకు 6 లేదా 7 కిలోమీటర్ల దూరం నుండి రావలసి ఉంటుంది. 2023 సంవత్సరం లో మళ్లీ హాస్టల్ ను పునర్దించాలని ప్రజాసంఘాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు అందరు ఏకమై గతంలో కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగింది.వారి ఆదేశాల మేరకు సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఇక్కడ హాస్టల్ అవసరమని కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగినది.ఇంతవరకు ఆచరణ జరగలేదు. జిల్లా కలెక్టర్ సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ వెంటనే పరిశీలించి హాస్టల్ ను వెంటనే పునరుద్ధరించాలని ప్రజలు, విద్యార్థులు తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. బద్వేల్ ఆర్డిఓ కార్యాలయంలో ఏవో కు మధ్య వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# బ్రాహ్మణపల్లిలో పొలంపిలుస్తోంది

## ఎంఏఓ అనకర్ల విజయరావు



**బద్వే మేజర్ న్యూస్..** బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం మండలం బ్రాహ్మణ పల్లి, అడుసువారిపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించమని ఎంఏఓ అనకర్ల విజయరావు తెలిపారు. పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బ్రాహ్మణపల్లిలో గ్రామసభ ఏర్పాటు చేసి రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పంటలు పండిస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుందని వారికి వివరించడం జరిగింది. గ్రామంలో సాగు చేస్తున్న సోద్ద, కూరగాయలు, పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలు వివరించడం జరిగింది. జీవ నియంత్రణ తెగుళ్ళ మందుల వినియోగం, జీవన ఎరువులు, విత్తనాలు కొనుగోలులో జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. అవుపెడ, మూత్రం, బెల్లం, పప్పు దినుసుల పిండి, పుట్ట మన్ను కలిపి 200 కిలోల ద్రవ జీవా మృతము తయా రు చేయడం జరిగింది. వరిపొలంను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. రైతులను అప్రమత్తం చేయడం జరిగింది. నివారణ చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. ప్రస్తుతం రైతులకి డ్రోన్ టెక్నాలజీ వంటి అధునాతన పద్ధతులుపై కూడా గ్రామసభలో చర్చిం చడం జరిగింది. పక్షి స్థావరాలు, జిగురు పూసిన పసుపు పల్లాలు అమర్చడం జరిగింది. కావున రైతు సోదరులు అధికారుల సలహాలతో ఉత్తమ యాజమాన్య పద్ధతులు ఆవలం బించాల్సిన ఆవసరం ఎంతైనా ఉంది. కార్యక్రమంలో వ్యవసాయ విస్థరన అధికారి ఓబయ్య, విజయ్ కుమార్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విజయభాస్కర్ రెడ్డి , రైతులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీలో అధికారులు



**పెండ్లిమర్రి మేజర్** మండలంలోని వెల్లటూరులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా, స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జ్ ఎంపీడీవో సురేంద్రబాబు ఈవోపీఆర్డి సోమశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, మహిళా పోలీస్ విజయ పాల్గొన్నారు



## నారా లోకేష్‌ని కలిసిన బీరం జయరామి రెడ్డి

**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా, ఐటీశాఖా మంత్రి శ్నారా లోకేష్‌ను టీడీపీ బద్వేలు మాజీ మండల అధ్యక్షుడు బీరం జయరామి రెడ్డి కలిశారు. ఆయనతో మాట్లాడుతూ పుట్టాయ పల్లె పంచాయతీ అభివృధి పనులు, సగిలేరు పికప్ ఆనకట్ట వల్ల మునిగిన పంట భూములకు నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరం ఉన్న విషయాన్ని మంత్రికి తెలియజేశారు. ఈ అంశంపై నారా లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ, కోర్టు ఆదేశాలను అమలు చేయించి, బాధితులకు నష్టపరిహారం చెల్లించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

**కలసపాడు మేజర్ న్యూస్** మండలంలోని శంఖవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తు బదిలీపై వెళ్లిన ఐదుగురు ఉపాధ్యాయులకు మంగళవారం అత్యంత వైభవంగా సన్మానము బ్యాండ్ మేళలతో ఊరేగింపుగా జరిగి వీడ్కోలు పలికారు వీరిలో వి.రాజకుమారి నర్సాపురం జడ్పీహెచ్ఎస్ స్కూల్‌కు సతీష్ పెనగలూరుకు జిల్లా పరిషత్ హైస్కూల్‌కునాగరాజు పులివీడు ఎంపీపీ స్కూల్‌కు రవిచంద్రుడు జడ్పీహెచ్ఎస్ కలసపాడు బాయ్స్‌కు పీర్ భాష మైదుకూరు బదిలీపై వెళ్లారు వీరందరినీ శంకవరం హెడ్మాస్టర్ కృష్ణనాయక్ ఆధ్వర్యంలో సత్కరించి వీడ్కోలు పలికారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** వైఎస్ ఆర్సిపి కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని జమ్మల మడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం రానిణివనంలో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకుడు మాడిశెట్టి శివ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల బైకు ప్రమాదంలో మాడిశెట్టి శివ స్వల్ప గాయాలు అయినవి. ఈ విషయం తెలుసుకున్న వెంటనే మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె డాక్టర్ సూదీర్ రెడ్డి , శివ ఇంటికి వెళ్లి పరామర్శించే ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీ అభివృద్ధి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల మండల జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తపై పోలీసులు దాడి



**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల పోలీస్ స్టేషన్లో ఉద్దేశపూర్వకంగా దాడి చేసి తలను గోడకేసి కొట్టారని తోట వెంకట బాలాజీ టిడిపి కార్యకర్త ఆరోపించారు. ఎందుకు కొడుతున్నారని అడగగా నువ్వు టిడిపి కార్యకర్తయి తే చాలు మాకు కారణం అవసరం లేదు అని బదులిచ్చారని బాలాజీ వాపోతున్నారు. దీంతో పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వెళ్లడంతో అక్కడి వైద్యులు పరీక్షించి కడపకు వెళ్లాల్సిందిగా సలహా ఇచ్చినట్లు తెలిపారు. బాలాజీ కుటుంబ సభ్యులు ఆయన ఆరోగ్యం పట్ల ఆందోళన చెందుతున్నారు. అంబకపల్లె రోడ్డు లోని రాణీతోపు వద్ద ఉండగా పోలీసులు అనవసరంగా వచ్చి దాడి చేశారని ఆరోపించారు. ఈ విషయమై పులివెందుల ఎస్ఐ నారాయణను వివరణ కోరగా బాలాజీని కొట్టిన మాట వాస్తవమేనన్నారు. తెలుగుదేశం పార్టీ కడప జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తూగుట్ల రాఘవ రెడ్డి బాలాజీ ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి తెలుగుదేశం పార్టీ తోడుగా ఉంటుందనిపై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పుకొచ్చారు.

# విచ్చలవిడిగా సంచరిస్తున్న వీధి కుక్కలను నియంత్రించాలి

## నియంత్రణపై అలసత్వం వహిస్తున్న మున్సిపల్ అధికార పాలకవర్గాలు

## వీధి కుక్కలను నియంత్రించాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కమిషనర్‌కి వినతి



**బద్వేల్ మేజర్ న్యూస్** బద్వేలు పట్టణంలో విచ్చలవిడిగా సంచరిస్తూ పట్టణ ప్రజలను గురి చేస్తున్న వీధి కుక్కలను నియంత్రించాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డి కి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేలు మున్సి పాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా వీధి కుక్కలు సంచరిస్తూ వివిధ పనుల కొరకు వీధులలో తిరుగుతున్న ప్రజలపై పిల్లలపై వీధి కుక్కలు పెద్ద ఎత్తున దాడి చేసి గాయపరుస్తున్నప్పటికీ వీధి కుక్కలను నియంత్రించడంలోగాని, కుక్కలను పట్టణ వెలుపలకి తరలించడానికి అవసరమైన చర్యలు చేపట్టడంలో మున్సిపల్ పాలకవర్గం, అధికారులు వైఫల్యం చెందారని, మున్సిపల్ అధికారులకు పట్టణ ప్రజలకు అధిక పన్నులు విధించడంలో మరియు ముక్కు పిండి పన్నులు వసూలు చేసి మున్సిపల్ ఖజానాకు జమ చేసుకోవడంలో ఉన్న శ్రద్ధ ప్రతినిత్యం కుక్క కాటుకు బలై ఎన్నో ఇబ్బందులు గురవుతున్న పట్టణ ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ లేదని, కుక్క కాటుకు గురైన సందర్భంలో హడావిడి కంటి తుడుపు చర్యలు తప్ప శాశ్వత ప్రాతిపదికన వీధి కుక్కలను నియంత్రించుటకు అవసరమైన చర్యలను చేపట్టడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా పట్టణ ప్రజలు కుక్కకాటు వలన వచ్చే రేబిస్ వ్యాధి బారిన పడకుండా మున్సిపల్ పాలకవర్గం మున్సిపల్ అధికారులు వీధి కుక్కల శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్ షరీఫ్, ఉపాధ్యక్షుడు పత్తూరు యువరాజ్, నాయకులు గంగనపల్లె నాగార్జున, సుధాకర్, రూరల్ అధ్యక్షుడు మూడమాల ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకర పంటలు

## మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి




**కమలాపురం మేజర్ న్యూస్** మండలం పరిధిలోని ఎర్రగుడిపాడు మరియు పందిళ్ళపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి. ఆమె మాట్లాడుతూ రైతులకు మట్టి నమూనా పరీక్షల ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. వేరుశనగ పంటలో సూక్ష్మధాతులోప నివారణ, విత్తన శుద్ధి, ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణను వివరించడం జరిగింది. ఆరోగ్యవంతమైన పంటను పండించాలంటే ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని రైతులకు తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ పంటల సాగు సేంద్రీయ కర్బనమును పెంచుతుంది. ప్రి మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతి ద్వారా ప్రధాన పంటకు ముందు 20 నుంచి 30 రకాల వివిధ పంటల విత్తనాలను కలిపి వేద జల్లిసాగు భూమిలో వేసినట్లయితే పోషకాల పెంపుదలతో పాటు పశువులకు నాణ్యమైన పచ్చి మేతగా పెంపొందించేం దుకు కూడా అవకాశం కల్పిస్తుంది. వీటి వలన నేలగుల్ల భారీ వానపాముల వృద్ధి, నేలలో నీటి నిల్వ సామర్థ్యం, సేంద్రియ కర్బశాతం ప్రధాన పంటలో దిగుబడులు పెరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకట్రామిరెడ్డి లతా కుమారి, గ్రామ వ్యవసాయ సహాయకుడు సతీష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# డెంగీ మాసోత్సవ ర్యాలీ




**పెండ్లిమర్రి మేజర్ న్యూస్** నంది మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ చెన్నారెడ్డి గారి ఆధ్వర్యంలో డెంగీ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ జులై నుండి వర్షాలు మొదలైతాయి నీరు ఎక్కువగా నిలువ ఉంటుంది దోమలు ఎక్కువగా పెరిగే ఆస్కారం ఉన్నందున మలేరియా డెంగీ జ్వరాలు వస్తాయని డెంగీ లక్షణాలు తీవ్ర మైన జ్వరం, ఒళ్ళు నొప్పులు, నీరసం, తలనొప్పి, చర్మము పై దద్దుర్లు రక్తస్రావం జరిగి ప్లేట్ లెట్స్ తగ్గి పోతాయని నీరు నిలువ ఉన్నచోట అబెట్ ద్రావణం తో పిచికారీ చేయాలని లేదా వేస్ట్ ఆయిల్‌ను నీరు నిలువ ఉన్న చోట వేయాలని డెంగీని కలుగ చేసే ఈడీస్ ఈజిప్టై దోమ మంచినీటి యందు నివసిస్తుంది తొట్టెలు, బానలు, డ్రమ్ములు, టైర్లు, కూలర్స్, రోళ్లు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి శుభ్రము చేసి ఆరబెట్టుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో ఎంపీ హెచ్ ఇ ఓ రామ ప్రతాప్, పిహెచ్ఎన్ మార్గరేట్, ఎంపీ హెచ్ఎస్ రవీంద్రనాథ్ ఎమ్ఎల్ హెచ్‌పి లు ఫరూక్, టౌఫిక్, మౌనిక, శిరీష, మహే శ్వరీ, సరోజ, ఫార్మసిస్ట్ నీరజ, ఎల్‌టీ రేష్మా ఎఎన్ఎమ్ జయమ్మ, నీలావతి, సంధ్య, ఎఫ్ఎన్ఓ షాకీరా, యుడిసి వెంకటేశ్వరి పాల్గొన్నారు..

# దివ్యాంగులకు దుప్పట్లు (బ్లాంకెట్స్) పంపిణీ



**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల పట్టణంలో నవతలాడ్జి ఎదురుగా కొన్నిదశాబ్దాలుగా వస్త్రవ్యాపారం నిర్వహిస్తూ, రెండేళ్ల క్రితం దురదృష్టవశాత్తు మరణించిన దుస్తుల వ్యాపారి టీవి సుబ్బారావు చిరస్మరణీయుడని, ఆయన సేవాస్ఫూర్తిని కొనసాగిస్తూ, వారికుమారులు సుగుణాకర్, చంద్రశేఖర్ కుటుంబసభ్యులు ప్రతిఏడాది సుబ్బారావు స్మారకార్థం దివ్యాంగులకు చేయూతనందించడం అభినందనీయమని వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా"ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణం ముద్ద నూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో వస్త్రవ్యాపారి స్వర్గీయ టీవీ సుబ్బారావు 64వ జయంతిని పురస్కరించుకుని వారికుటుంబసభ్యులు ఏర్పాటు చేసిన ఒకకార్యక్రమంలో ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండునిమిషాలు మౌనం పాటించారు. సుబ్బారావు కుమారుల చేతుల మీదుగా 30మంది దివ్యాంగులకు దుప్పట్లు వితరణగా అందించారు. కార్యక్రమంలో సుబ్బారావు కుటుంబసభ్యులు సుగుణాకర్, చంద్రశేఖర్, అవోపా సేవాసంస్థ కార్యవర్గ సభ్యులు లెక్చరర్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం కార్యక్రమం




**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బాకరాపురం పరిధిలోని బాకరాపురం జయమ్మ కాలనీలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శాంతి కుమార్ ఆధ్వర్యంలో దోమకాటు వల్ల వచ్చు వ్యాదుల గురించి అవగాహన కార్యక్ర మాలు నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో డాక్టర్ శాంతికుమార్ మాట్లాడతూ దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వ్యాధి వస్తాయని దోమ కాటుకు గురికా కుండా జాగ్రత్త తీసుకోవాలని అన్నారు సబ్‌అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాత్రి సమయంలో తప్పకుండా దోమతెరలు వాడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పనికిరాని ప్లాస్టిక్ సామాన్లు గాజు సీసాలు ఇంటి పరిసరాలకు దూరంగా ఉంచాలని ప్రతి ఒక్కరూ ఫ్రైడే డ్రైడే పాటించాలని సిద్దయ్య అన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సోమలింగారెడ్డి, సుజాత ఆశా కార్యకర్త సులోచన ప్రజలు పాల్గొన్నారు

# డ్రైవర్ల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ ఫౌండర్ అన్వర్ బాషా

**వేంపల్లె మేజర్ న్యూస్:** డ్రైవర్లు ఎన్నో రూపాల్లో ప్రజలకు, అధికారులకు, వివిధ రంగాలకు సేవలందిస్తున్నారని, వీరి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు అన్వర్ బాషా డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక గండిరోడ్డులోని సూమో స్టాండ్ వద్ద డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ సమస్యలు, డిమాండ్లపై చర్చించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు జోడో యాత్ర పేరుతో దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగా కడప జిల్లాలోని వేంపల్లెకు రావడం జరిగిందన్నారు. దీని ద్వారా డ్రైవర్ల ను ఒక తాటిపై తీసుకొచ్చి, తమ సమస్యలు సమిష్టిగా పోరాడేందుకు కృషి చేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమను గుర్తించడం లేదని, హైవే లపైన, పుణ్య క్షేత్రాలు, పట్టణాల్లో విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందితే రూ. 20 లక్షల భీమా అందించాలన్నారు. వివిధ రవాణాల ద్వారా ప్రభుత్వాలకు ఆదాయాన్ని చేకూరుస్తున్నారని, డ్రైవర్లందరూ ఏకమై తమ హక్కులను




సాధించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ప్రాంతీయ ఇంఛార్జి రామకృష్ణ, తెలంగాణ రాష్ట్రం నుంచి రాఘవేంద్ర, కిషోర్, ఆయా జిల్లాల ఇంఛార్జిలు నూర్ మహమ్మద్, నరసింహ, వేంపల్లె అసోసియేషన్ అధ్యక్షుడు బాబు, సభ్యులు రాజగోపాల్ రెడ్డి, అంజీ, గోపాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి పనుల కోసం నిధులు మంజూరు చేయాలి

**పులివెందుల మేజర్‌న్యూస్** పులివెందుల నగరానికి తాగునీటి పనుల కోసం రూ.65 కోట్ల ప్రతిపాదనలకు రూ.15 కోట్లు మాత్రమే మంజూరు చేయబడ్డాయి మిగిలిన రూ.50 కోట్లు విడు దల చేయాలి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధ్రువ కుమార్ రెడ్డి విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల ప్రథమ శ్రేణి పురపాలక సంఘ పరిధిలో తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధుల కింద రూ.65.00 కోట్లు మంజూరు చేయాల్సిన అవసరం ఉంది. ఇందులో భాగంగా క్లియర్ వాటర్ సంప్, పంప్ హౌస్, పంప్ సెట్లు, క్లియర్ వాటర్ ఫీడర్ మెయిన్లు, 3800 కె .యల్ సామర్థ్యమున్న ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్లు, డిస్ట్రిబ్యూషన్ మెయిన్లు మరియు నిర్వహణ (ఓ అండ్ ఎం) పనులు చేపట్టాల్సి ఉంది. ప్రభుత్వ ఉత్తర్వు నెం.344, తేదీ:24-03-2024 ప్రకారం కేవలం రూ.15 కోట్లు మాత్రమే మంజూరు చేయడం జరిగింది. మిగిలిన రూ.50 కోట్లను వెంటనే విడుదల చేయాల్సిందిగా , పులివెందుల ప్రజలకు మిషన్ మోడ్లో శుద్ధమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిధుల విడుదలలో జాప్యం



జరగకుండా చూడాలని పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువకుమార్‌రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని పత్రికాముూలకంగా కోరారు. కార్యక్రమంలో వేంపల్లి మండల అధ్యక్షులు రామకృష్ణ,జిల్లా నాయకులు వేమా రాజా, బద్రీనాథ్, నాగరాజ, సుబ్రమణ్యం, రాఘవయ్య, ఉత్తన్న పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ హాజీలకు ఘన స్వాగతం

## రెండు విమానాల్లో హైదరాబాద్‌కు చేరుకున్న 529 మంది హాజీలు

**పులివెందుల మేజర్ న్యూస్** పవిత్ర హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 529 మంది హాజీలు రెండు ప్రత్యేక విమానాల్లో హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. మక్కా నుండి నేరుగా హైదరాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న హాజీలకు ఏపీ ముఖ్యమంత్రి వర్యులు నారా. చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ శ్రీ.హాసన్ భాష, హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ భాషా ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభిం చింది. ఈ సందర్భంగా, హజ్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న హాజీలకు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ తమ శుభాకాంక్షలు తెలియ జేశారు. మైనారిటీ మరియు న్యాయ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్, రాష్ట్ర మైనారిటీ సలహాదారు షరీఫ్, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్ కూడా హాజీలకు శుభాభినందనలు తెలిపారు. ప్రభుత్వం తరపున హాజీలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు, వారి యాత్ర సుఖవంతంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు.ఈ స్వాగత కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు, హజ్ కమిటీ ఈఓ గౌస్ పీర్ మరియు పులివెందుల పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్. ఖాసీం వల్లి, మైనార్టీ సోదరులు నాగిన్ భాషా, షేక్. సమద్, షేక్. భాషా పలువురు నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం హాజీలకు పుష్ప గుచ్ఛాలు అందించి, వారి అనుభవాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా హజ్ కమిటీ చైర్మన్ శ్రీ హాసన్ భాష హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా మాట్లాడుతూ హజ్ యాత్ర ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఆంధ్రప్రదేశ్ నుండి ఇంతమంది యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో మరింత మంది యాత్రకు వెళ్ళేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. హజ్ యాత్ర పూర్తి చేసుకుని వచ్చిన హాజీలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం మరియు హజ్ కమిటీ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ యాత్ర ఎంతో సంతృప్తి కరంగా సాగిందని, అల్లాహ్ దయతో తాము ఆశించిన విధంగా పుణ్యకార్యాలు పూర్తి చేసుకున్నామని తెలిపారు. అలాగే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మక్కాలో దువా (ప్రార్థన) చేశామని హాజీలు పేర్కొన్నారు. విమానాశ్రయం వెలుపల వారి కుటుంబ సభ్యులు, బంధువులు వేచి ఉండి, హాజీలను ఆత్మీయంగా ఆహ్వానిం చారు. ఈ స్వాగత దృశ్యాలు విమానాశ్రయం పరిసరాల్లో పండుగ వాతావరణాన్ని తలపించాయి.

# అనాథ వృద్ధులకు అల్పాహారం



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక పాత గండి రోడ్డులోని మదర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అనాథవృద్ధులకు అల్పాహారం నిర్వహించారు. మంగళవారం పట్టణానికి చెందిన తరిగొండ సురేష్ కుమార్తె విష్ణుప్రియ పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. విష్ణుప్రియను వృద్ధులు ఆశీర్వదించారు. తన కుమార్తె వేడుక అనాథవృద్ధుల మధ్య నిర్వహించడం సంతోషాన్ని కలిగించిదన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మాధవి, హర్షవర్ధిని, ఆశ్రమ నిర్వాహకుడు పాల్గొన్నారు.

# పోస్ట్‌మెన్ అందరి బంధువు

## ఘనంగా తపాలా ఉద్యోగుల దినోత్సవం

**వేంపల్లె మేజర్ న్యూస్:** పోస్ట్ మెన్ అందరి బంధువు అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ తపాలా ఉద్యోగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక తపాలా కార్యాలయంలో పని చేస్తున్న ఆవుల వెంకట శివయ్య, రామమూర్తి, సాహిదాలను సత్కరించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ తపాలాశాఖ అవినీతి లేని శాఖ అన్నారు. ఎండ, వాన, ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా తపాలా సిబ్బంది పని చేస్తారని, వీరి సేవలను సమాజం గుర్తించాలన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త ధృవకుమార్ రెడ్డి, సుబ్రమణ్యం, పూల నజీర్, రామకృష్ణ, అమర్, ఉత్తన్న కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**తులసిరెడ్డిని ఘన సన్మానం..**

20 సూత్రాల ఆర్థిక కార్యక్రమ మాజీ ఛైర్మన్ తులసిరెడ్డిని కాంగ్రెస్ నాయకులు సత్కరించారు. దారిద్ర్య నిర్మూలన, సామాన్య మానవుని జీవన ప్రమాణాల పెంపు లక్ష్యంగా 1975 జులై, 1న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ 20సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలో తులసిరెడ్డి క్యాబినెట్ హోదాలో ఆ కార్యక్రమ ఛైర్మన్‌గా పని చేశారు. ఆయన చైర్మన్‌గా ఉన్నప్పుడు వరుసగా మూడుసార్లు జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానం నిలిచింది.



# ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలు అమలు

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి

**కడప రూరల్ మేజర్ న్యూస్:** చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ అమలు పరుస్తారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలో మంగళవారం తెల్లవారుజామునే లబ్దిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఏనాడైనా గత ప్రభుత్వం కచ్చితంగా ఒకటవ తారీఖున పెన్షన్ అందించిందా అని ఆయన ప్రశ్నించారు. వైసిపి ప్రజా వ్యతిరేక పాలన కొనసాగించిందని,ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వమని, ఈ ప్రభుత్వంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పెన్షన్ కోసం ఎదురు చూచే పరిస్థితే ఉండదన్నారు. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, సుబ్బరాయుడు, అమీర్, కాశీం పాల్గొన్నారు.



# భవిత చిన్నారులకు అతిథి భోజనం

## భవిత కేంద్రానికి సహాయం చేసేందుకు సిద్ధం : డాక్టర్ ఎస్ఎఫ్ బాషా

**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక భవిత దివ్యాంగుల కేంద్రంలోని చిన్నారులకు అతిథి భోజనం ఏర్పాటు చేసినట్లు ఐఈఆర్టీ యశోద వెల్లడించారు. మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ షాహీన్, డాక్టర్ ఎస్ఎఫ్ బాషా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఎంఇఓలు వెంకట్రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్ లు మాట్లాడుతూ భవిత కేంద్రం ద్వారా పిల్లలు అన్ని రంగాల్లో రానిస్తున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే డాక్టర్ ఎస్ఎఫ్ బాషా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రమశిక్షణ కలిగి ఉండాలని, భవిత దివ్యాంగ కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు ఏ సహాయం చేసేందుకైనా సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా దివ్యాంగ చిన్నారుల కోసం పదోతరగతి పరీక్షల్లో రాత సహాయం చేసిన నూరుల్లా, ఆసియా, పూజిత, సన, తహీరాబాను హాజీబ్ లకు ఎంఇఓలు అభినందించి బహుమతులు ప్రదానం చేశారు. ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణత సాధించిన భవిత దివ్యాంగ చిన్నారులు రాజ్ కుమార్, గౌస్ బాష లను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లు ప్రసాద్, ఆంజనేయులు, ఫిజియోథెరపి డా. ఆనంద్, ఐఈఆర్టీ సుజాత, సిఆర్పి సుజాత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# జీవామృతం మొక్కకు ప్రాణం

## పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయాధికారులు




**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల మండలంలోని యర్రబల్లె -2 రైతుసేవ కేంద్రంలో మండలవ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలో ప్రారంభించడం జరుగుతుంది అని తెలిపారు. ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి 3 విడతలలో 20000 రూపాయలు రైతుల అకౌంట్ లలో జామచేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. పులివెందుల మండలంలో 4567 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ది పొందుతారని తెలిపారు. అలాగే కందులు మినికిట్స్ పూర్తిగా ఉచితంగా ఇస్తున్నామని కంది సాగుచేసే రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అరటి పొలానికి మొక్కకు కావాల్సిన పోషకాల కోసం జీవామృతం తయారీ అక్కడే డెమోగా చేసి రైతులకు చూపించడం జరిగింది ఈ జీవామృతం తయారీ విధానం 200 లీటర్ల డ్రమ్ము తీసుకు 10 లీటర్ల మూత్రం, 10 కేజీల పేడ,రెండు కేజీల పప్పు దినుసుల పిండి,నల్లబెల్లం గుప్పెడు పుట్ట మట్టి కలిపి ఉదయం సాయంత్రం కర్ర సహాయంతో తిప్పాలి వారం రోజులకు తవారవుతాది వాటిని మన పొలానికి పారించవచ్చు పది శాతం నీటిలో కలుపుకొని పిచ్చికారి చేయవచ్చు అన్ని రకాల పంటలకు మొక్కకు కావలసిన అన్ని రకాల పోషకాల కోసం ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో మోడల్ మేకర్ యామిని లత, డిజిటల్ సుభహాన్, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు హాజరు కావడం జరిగింది

# పంట వేసే సమయంలో భూసార పరీక్షలు తప్పనిసరి

## వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి

### తిప్పలూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** రైతులు పొలంలో విత్తనం చేసే సమయంలో భూసార పరీక్షలు తప్పనిసరిగా చేసుకుంటే దానికి తగ్గట్టుగా విత్తనం వేస్తే సకాలంలో అధిక దిగుబడి వస్తుందని కమలాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి తెలియజేశారు. మంగళవారం ఎర్రగుంట్ల మండల పరిధిలో తిప్పలూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా పంట వేయడానికి ముందు భూసార పరీక్షలు చేయించు కోవడం వలన భూమి లోని పోషకాల స్థాయిలు తెలుస్తాయని దీనిని అనుసరించి ఎరువులు వేసుకోవడం వలన ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని తెలియచేసారు. అలానే వేరు శనగ పంటలో విత్తనం వేయడానికి 24 గంటల ముందు విత్తనశుద్ధి ని ఇమిడాక్లోప్రిడ్ అనే పురుగు మందును ఒక కేజీ విత్తనానికి 2 ఎంఎల్ పట్టించి విత్తుకోవడం వలన దాదాపు నెల రోజుల వరకు రసం పీల్చు పురుగుల ఉధృతిని తగ్గించ వచ్చు అని తెలిపారు. ఊటుకూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మాధురి మాట్లాడుతూ మినుము పంటలో రసం పీల్చు పురుగుల ఉధృతిని నివారణ కు ఒక ఎకరమునకు 10 చొప్పున పసుపు మరియు నీలం రంగులో వున్న జిగురు అట్టలను అమర్చుకోవాలని తెలిపారు. అలానే మినుము పూత దశలో 14.0.35 (మల్టీ కే )ఎరువును పిచికారీ చేయడం వలన గింజ అభివృద్ధి కి దోహదపడుతుంది అని తెలిపారు. అలానే వేరుశనగ పంటలో టీసీజీఎస్-1694 (వశిష్ట )రకం ను సాగుచేయడం వలన భూమి నుంచి వ్యాప్తి చెందే వ్యాధులను తట్టుకుంటుంది అని తెలియ చేశారు. మండల వ్యవసాయ అధికారి సుజన కుమారి గారు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతుల జాబితా లను ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచడం జరిగింది అని తెలియచేసారు. రైతులకు కావలసిన ఎరువులను కూడా రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచుతాము అని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం నుంచి వచ్చిన వ్యవసాయ అధికారి పద్మజ మాట్లాడుతూ వేరు శనగ, మినుము పంటలలో తీసుకోవాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. పశు వైద్య అధికారిణి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ప్రస్తుతం మినీ గోకులాలు ఏర్పాటు చేసుకునేందుకు మరియు గడ్డి పెంచుకోవడానికి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నది అని మరియు పశువులలో వచ్చే వ్యాధులు వాటి నివారణకు వేసే టీకాల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు శివయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# రెడ్‌బుక్ రాజ్యాంగానికి నిదర్శనం వైసిపి నేత ఇల్లు కూల్చివేయడమే

## వైఎస్సార్సీపీ పార్టీవ్యక్తి కావడంతోనే కక్షపూరిత ఇంటిని కూల్చివేత

## ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా



**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్** బద్వేల్ లోరెడ్ బుక్ రాజ్యాంగా నికి వైసిపి నేత ఇల్లు కూల్చివేయడమే నిదర్శనం అని అదేవిధంగా వైఎస్సార్సీపీ పార్టీవ్యక్తికి కార్యకర్త కావడంతోనే కక్షపూరిత ఇంటిని కూల్చివేశారుఅని ఎంపీ అవినాష్ రెడ్డి బద్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ సుధా తెలిపారు.. వైయస్సార్ జిల్లా బద్వేల్ మండలం బయనపల్లెలో ఇటీవల వైఎస్సార్సీపీ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ఇంటిని కూటమి నేతలు పట్టుబట్టికూల్చివేసిన తెలిసిన విషయమే. వైసిపి నాయకుడుపై కశపూరితంగా తనకు సంబంధించిన తొలగించిన ఇంటిని మంగళవారం పరిశీలించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూకేవలం కక్షసాధింపు చర్యల్లో భాగంగానే శ్రీకాంత్ రెడ్డి ఇంటిని కూల్చివేశారు: వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు గతఎనిమిదేళ్లుగా అక్కడే నివాసం ఉంటుంటే ఇప్పుడు చెరువు భూమి అంటూ కూల్చివేయడం దారుణం.అనికేవలం శ్రీకాంత్‌రెడ్డి వైఎస్సార్సీపీ వ్యక్తి కావడంతోనే ఇలాంటి కక్షపూరిత ఇంటిని కూల్చివేసే చర్యలకు దిగారుఅన్నారు. ఒక్క రాష్ట్రంలోబడి, గుడి వద్దే మద్యం షాపులున్నాయని చెప్తే పట్టించుకోరు కానీ.. వైసీపీ కార్యకర్తలపై రెడ్ బుక్ రాజ్యాంగాన్ని మాత్రం అమలు చేస్తున్నారు. కూటమి రెడ్ బుక్ రాజ్యాంగం రోజు రోజుకీ తారాస్థాయికి చేరుతోంది..రానున్న రోజుల్లో ప్రజలే వారికి తగిన విధంగా బుద్ధి చెప్తారు: వైఎస్ అవినాష్ రెడ్డి వైయస్సార్ జిల్లా బద్వేల్ మండలం బయనపల్లె లో వైయస్సార్సీపి వాలంటరీ విభాగ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఇంటిని కూటమినేతలు కూల్చివేత విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా శ్రీకాంత్ రెడ్డి ఇంటి వద్దకు చేరుకుని కూల్చివేతను పరిశీలించారు. బి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం కూటమినేతను కక్షపూరిత చర్య అని ఆయన మండిపడ్డారు. సుమారు 8 సంవత్సరాల క్రితం శ్రీకాంత్ రెడ్డి ఇంటిని నిర్మించుకొని విద్యుత్ మీటరు. పన్ను కడుతుంటే కేవలం ఇప్పుడు కూటమినేతలు చెరువు తట్టులో ఇండ్లు ఉందని ఇండ్లు కూల్చివేయడం దారుణమని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తెలిపారు.కేవలం శ్రీకాంత్ రెడ్డి వైఎస్ఆర్సిపి లో మంచి పట్టు ఉందనే ఉద్దేశంతోనే ఆయన ఇంటిని కూల్చివేయడం జరిగిందని తెలిపారు. 8 సంవత్సరాల క్రితం శ్రీకాంత్ రెడ్డి ఇంటి పక్కన అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం సిసి రోడ్డు కూడా వేయడం జరిగిందని చెరువుతట్టులో ఇల్లు ఉంటే సిసి రోడ్డు ఎలా నిర్మిస్తారని ఆయన కూటమి నేతలను హెచ్చరించారు.అలాగే మద్యం షాపుకు కూతబెట్టి దూరంలో బడి గుడి ఉన్న పలుమార్లు ప్రజలు మద్యం షాపులు తొలగించమని అధికారులను మొరపెట్టుకున్న మద్యం జోలికి మాత్రం అధికారులు పోలేదని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఓటమి గెలుపులు పరిపాటి అని నాడు మేము ఓడిన రాబోయే కాలంలో మళ్ల అధికారాన్నిచేపడతామన్నారు.ఇప్పటికైనా కూటమి నాయకులు రేట్ బుక్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి ఎన్నికలలోప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా యువజన భాగం అధ్యక్షుడు ఆదిత్య రెడ్డి,మాజీ కుడా చైర్మన్ సింగసాని గురు మోహన్ బద్వేల్ జడ్పిటిసిపోలిరెడ్డి పోకల మల్లేశ్వర్ రెడ్డి. వైసీపీ నాయకుడు వంకేల పెద్ద పోలిరెడ్డి యద్దారెడ్డి తదితర నాయకులు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు..

# ప్రశాంతంగా ముగిసిన ట్రిపుల్ ఐటీ ప్రవేశ కౌన్సిలింగ్

## త్వరలో రెండో జాబితా కౌన్సిలింగ్ విడుదల

## మానవత్వం చాటిన డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

వేంపల్లె మేజర్ న్యూస్: ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో రెండో రోజు కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మంగళవారం జరిగిన ఈ కౌన్సిలింగ్ ప్రక్రియలో జనరల్ కెటగిరికీ చెందిన 1010 సీట్లుకు గాను 878 మంది విద్యార్థులు కౌన్సిలింగ్ ప్రక్రియ పూర్తి చేసి ప్రవేశాలు పొందారు. ఎటువంటి అంతరాయం లేకుండా మొదటి విడత సజావుగా కొనసాగిందని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా సంతోషాన్ని వ్యక్తం చేశారు. మిగిలిన సీట్లకు ఎంపికైన విద్యార్థులకు రెండో జాబితాను త్వరలో విడుదల చేస్తామన్నారు. అలాగే అన్నమయ్య జిల్లా, సుండుపల్లికీ చెందిన విధ్యార్థి శ్రీధర్ కౌన్సిలింగ్ వచ్చాడు. ఆ విధ్యార్థి ఇటివల ప్రమాదానికి గురై నడవలేని స్థితిలో క్యాంపస్ లోని గ్రంధాలయ వద్దు ఉండడం చూసి డైరెక్టర్ కుమారస్వామి గుప్తా ఆ విధ్యార్థితో మాట్లాడారు. అక్కడే కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తి చేసి ప్రవేశ పత్రాన్ని అందజేశారు. ఆ విధ్యార్థి పట్ల మానవత్వం చూపిన డైరెక్టర్ కుమారస్వామి గుప్తా ని, విధ్యార్థి తండ్రి శ్రీరాములు ప్రత్యేక కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్, ఆర్థిక అధికారిణి కోటేశ్వరి, కోఆర్డినేటర్




సుధాకర్ రెడ్డి, సాఫ్ట్వేర్ ఇంజనీర్లు లింగమూర్తి, జ్ఞాన వెంకట్, అసోసియేట్ డీన్స్ రాఘవరెడ్డి, రఫీ, నవీన్, క్యాంపస్ మెయింటనెన్స్ పవన్, పిఆర్ఓ తిరుపతి రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, అధ్యాపకులు బిన్ని, కోనప్ప, భాస్కరయ్య, మహేంద్ర, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన వారికి రేషన్ బియ్యం

## పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న డీలర్ - డీలర్ పై లోకాయుక్తలో పిర్యాదు

**కలసపాడు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం వారు ఇస్తున్న పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ, అక్రమంగా అమ్ముకుంటున్న కలసపాడు మండలం కర్ణంవారిపల్లి రేషన్ డీలర్ బత్తల భద్రయ్య పై అదే గ్రామానికి చెందిన మోపూరి మల్లిఖార్జున లోకాయుక్త లో పిర్యాదు చేశారు. ఈ విషయమై పలుమార్లు ఆర్‌డిఓకు మండల తహసీల్దార్ కు పిర్యాదు చేసిన ఫలితం శున్యం కావడం తో విసుగేత్తి పోయిన పిర్యాదుదారుడు మంగళవారం నాడు కర్నూలు లోకాయుక్త రిజిస్టర్ ఆఫీసర్ ను కలిసి పిర్యాదును నమోదు చేశారు. డీలర్ గత 15సంవత్సరాలనుండి విధుల నిర్వహిస్తూ ఉండటం చేత మోసం ఎలా చేయడం అరితేరినట్లుగా తెలుస్తుంది.ఈయన గ్రామ వి ఆర్ ఏ లాగిన్ ఓపెన్ చేసి సుమారుగా 30 మంది చనిపోయిన వారికి బియ్యం ఇస్తున్నట్లు రికార్డు లను చూపిస్తూ ప్రభుత్వాన్ని, అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఎన్నిసార్లు పిర్యాదు చేసినప్పటికి ఈయనమీద అధికారులు చర్యలు తీసుకోక పోవడం గమనర్హమ్. అని మోపురి మల్లికార్జున అన్నారు.



# శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం స్కంద షష్టి సందర్భంగా ఆలయ అర్చకుడు శేషగిరిరావు నేతృత్వంలో స్వామి, అమ్మవార్లకు అభిషేకం, మంత్రపుష్పం, నైవేద్యం పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రతినిధి సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలు సబ్ జైలుల లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విజిట్..!

బద్వేల్ మేజర్ న్యూస్.. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా చైర్మన్ కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప. డాక్టర్ సి యామిని వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ మంగళవారము రాజంపేట మరియు బద్వేల్ సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ లను విజిట్ చేయడం జరిగినది అని వారు తెలిపారు. సబ్జెక్ట్ కార్యాలయంలో రిజిస్టర్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్ జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను గురించి జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసు కున్నారు, ఉచిత న్యాయ సహాయమును శిక్ష అనుభవిస్తున్న ఖైదీలుసద్వినియోగం చేసు కోవాలి అన్నారు, ఈ సందర్భంగా వారికి తగు సూచనలను



సలహాలను ఇవ్వడం తోపాటు లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100పై ప్రచారం నిర్వహించారు. ఏవైనా సమస్యలుంటే రాజంపేట మండల న్యాయ సమితిని, బద్వేలు మండల న్యాయ సేవా సమితిని, మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చును అన్నారు. కార్యక్రమంలో రాజంపేట బద్వేల్ సబ్‌జైలుల సూపర్డెంట్‌లు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు ఖైదీలు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోండి : గ్రామ ప్రజలు



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని లింగారెడ్డి పల్లి గ్రామపంచాయతీలో ఉన్న నల్లగొండ పల్లె గ్రామంలో ప్రతిరోజు పారుతున్న మురికి నీరును తొలగించేందుకు, అధికారులు పారిశుధ్యం పైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, టిడిపి నాయకులు మరియు గ్రామస్తులు శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి మరియు బాలిరయ్య కృష్ణారెడ్డి, నరసింహులు, శంకరం కృష్ణమూర్తి, అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలపై వారు మాట్లాడుతూ మా గ్రామంలో పైనుంచి వచ్చే నీరు ఇండ్ల ముందు కాకుండా సిమెంట్ రోడ్డుకి ఇరువైపులా గేట్ కాలువలు తీసి పైపులైన్ ద్వారా మురికి నీరు అంతటిని చెరువులోకి పంపించే విధానంగా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే గ్రామంలో నరసింహులు ఇంటి నుండి మంచినీటి బోరింగ్ వరకు సి .సి .రోడ్లు ఏర్పాటు చేసి ఇరువైపులా పైప్లైన్ ద్వారా నీటిని చెరువులోకి మళ్ళించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలను నివారించడంలో విఫలమైన రెవెన్యూ అధికారులు..!

## కార్యాలయాలకే పరిమితమైన విఆర్వోలు..
## ఖాళీ స్థలం కనబడితే కబ్జాలకు చెలరేగిపోతున్న భూమాఫియా..
## ఆక్రమణల గురించిసోషల్ మీడియాలో వచ్చేంతవరకు అధికారులకు చలనం లేదు..

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గంలో నానాటికి పెరిగిపోతున్న భూ కబ్జాలను అరికట్టడంలోవిఫలమైన రెవెన్యూ అధికారులు. ప్రభుత్వ సెలవు దినాలను టార్గెట్ చేసుకొని నిర్మాణాలు చేపడుతున్న కబ్జాదారులు తక్షణమే శివాలయం కుంట సరిహద్దు రాళ్ళను తొలగించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోకపోతే ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తాం – సిపిఐ ఎమ్మెల్ లిబరేషన్ పార్టీ నాయకుల హెచ్చరిక లు. బద్వేల్ నియోజకవర్గంలోని భూకబ్జాలను అరికట్టణంలో అందులో నియోజకవర్గ కేంద్రమైన బద్వేల్ పట్టణంలో జరుగుతున్న భూమాఫియాకు అడ్డుకట్ట వేయడంలో రెవెన్యూ అధికారులు ఘోరంగా విఫలమయ్యారని, బహిరంగంగా చట్టం పేరు చెబుతూ, లోపాయి కారిగా అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ) జిల్లా కమిటీ సభ్యులు సంగటి చంద్రశేఖర్ ఘాటుగా విమర్శించారు. ఈరోజు ఉదయం బద్వేల్ పట్టణంలోని స్థానిక భగత్ సింగ్ నగర్ నందు పార్టీ జిల్లా సమితి సభ్యులు చంద్రమోహన్ రాజు, జకరయ్యల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బద్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలో గత ప్రభుత్వంలో వేలాది ఎకరాల అక్రమాలు జరిగాయని ఆ విషయమై భారత కమ్యూనిస్టు పార్టీ ఎమ్ ఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో అనేకమార్లు వినతి పత్రాల రూపంలో మరియు పత్రికా ముఖంగా కడప జిల్లా కలెక్టర్ గారికి ఆర్డిఓ గారికి సంబంధిత నియోజకవర్గంలోని తాసిల్దార్ గారికి వివరాలతో కూడిన సమాచారం ఇవ్వడం జరిగిందని, కానీ నేటికీ ఏ ఒక్క చట్టపరమైన చర్య తీసుకున్న సందర్భాలు లేవని, కానీ పత్రికలు మీడియా వస్తే మాత్రం మేము ఎక్కడ భూకబ్జాలకు తావు ఇవ్వం అంటూ నామమాత్రపు ప్రగల్బాలు పలుకుతూ, నియోజకవర్గంలోని అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి పేరు చెప్పి మీరు అక్కడికి వెళ్ళండి వారి చేత ఒక ఫోన్ కాల్ చేయించండి, లేకపోతే మేము చూసి చూడనట్టు వ్యవహరిస్తాం మీరు ఈ లోపు హైకోర్టుకు వెళ్ళండి స్టే తెచ్చుకోండి అంటూ కబ్జాదారులకు రెవెన్యూ సిబ్బంది సూచనలు సలహాలు ఇస్తున్నారని బద్వేల్ నియోజకవర్గం లోని ప్రజల్లో విపరీతమైన చర్చ జరుగుతున్నదని దీనికి సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అదే రకంగా గోపవరం మండలం మడకలవారిపల్లి పంచాయతీ శివాలయం పక్కన మరియు ఎదురుగా ఉన్న సర్వే నెంబర్ 891,892/1,892/3,812లలో దేవాదాయ శాఖ మరియు రెవెన్యూ భూములలో ఉన్న సరిహద్దు రాళ్ళను మరియు బోర్డులను తొలగించి కులం పేరుతో మతం పేరుతో కోట్లాది రూపాయలు విలువైన స్థలాన్ని ఆక్రమించి సెలవు దినాలలో నిర్మాణాలు చేపడుతుంటే ఇంత పెద్ద సచివాలయ రెవెన్యూ వ్యవస్థ ఏం చేస్తుందని వారు ప్రశ్నించారు. ఎవరైనా వెళ్లి ఆక్రమణదారులను ప్రశ్నిస్తే మాకు ఫలానా అధికార పార్టీకి




చెందిన నాయకుని సిఫారసు ఉన్నది మేము చేసుకుంటాం మమ్మల్ని ఎవడు ఆపేది అంటూ దురుసుగా ప్రవర్తిస్తూ, మేము పలాన మతానికి చెందిన వాళ్ళం మా మత విశ్వాసాలను దెబ్బతీస్తారా అంటూ తమ బూదాహానికి మతాన్ని అడ్డుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, వీటన్నిటికీ ప్రధానమైన కారణం రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం మరియు వీరికి వత్తాసు పలుకుతున్న బద్వేల్ నియోజకవర్గం శాసిస్తున్న ఒక ప్రధానమైన నాయకుని అండదండలే కారణమని నియోజకవర్గంలో ప్రజల మధ్యలో చర్చ జరుగుతున్నదని, అధికార పార్టీ నాయకులకు కబ్జాలపై నిజమైన విశ్వాసం విధేయత ఉంటే రెవెన్యూ అధికారుల పనిని చట్టపరంగా వాళ్ళని చేసుకొని ఇవ్వాలని మీరు కబ్జాదారులకు వ్యతిరేకంగా అధికారులను ఆదేశిస్తూ కూటమి ప్రభుత్వ విధానాలకు తూట్లు పడుతుందని ఇది మీరు గమనంలో పెట్టుకోవాలని వారు సూచించారు. అలాగే గత 2014 నుండి అధికార పార్టీ నాయకుల మాటలు విని అనేకమంది ఉన్నతాధికారులు జైలుకు వెళ్లారని ఈ విషయాన్ని ప్రస్తుత అధికారులు దృష్టిలో ఉంచుకొని బద్వేల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు పట్టణంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ప్రజలకు ఇవ్వాలని అదే సమయంలో బద్వేల్ పట్టణంలో ఉన్న శివాలయం మరియు కుంట భూముల ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని తక్షణమే వాటిని తొలగించాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో జూలై నెల రెండవ వారంలో పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చంద్రమోహన్ రాజు, జకరయ్య నియోజకవర్గ నాయకులు రామరాజు, విజయ రావు, కే బాబు, జయరామరాజు, విద్యార్థి సంఘం(%ూ×ూా%) జిల్లా కన్వీనర్ బండి అనిల్ కుమార్ నాయకులు జైపాల్ గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ, సంఘం మాకు రెండు కళ్ళు

## పనిచేస్తాం, పోరాడుతాం, ఎల్ఐసిని బలోపేతం చేసుకుంటాం
## ఎల్ఐసి యూనియన్ ప్లాటినం జూబ్లీ సంబరాల లోగో ఆవిష్కరణ
## ఎల్ఐసి యూనియన్ ఆవిర్భావ దినం సందర్భంగా పతాకావిష్కరణ

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** సంస్థలో బాధ్యతగా పనిచేస్తామని, సంఘం ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం చేస్తామని, ఎల్ఐసి ని ప్రభుత్వ రంగంలో కాపాడుకుంటామని, మరింత బలోపేతం చేసుకుంటామని ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి అన్నారు. యూనియన్ 75 వ ఆవిర్భావ దినం సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ యూనియన్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం, నేతలు 75 సంవత్సరాల యూనియన్ లోగో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి మాట్లాడుతూ మోసకారి ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు వ్యతిరేకంగా తమ సంఘం 1951 నుండి ఐదేళ్లపాటు పోరాడిందని, ఆ తర్వాతే జాతీయకరణ జరిగి ఎల్ఐసి సంస్థ ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. అందుకే ఎల్ఐసి సంస్థ అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం యొక్క మానస పుత్రిక అని అన్నారు. తాము సిబ్బందిగా సంస్థను, సంఘాన్ని రెండు కళ్ళుగా భావిస్తామని అన్నారు. కస్టమర్లకు ఆఫీస్ లో బాధ్యతతో సేవలు అందిస్తామని, బయట పౌరులతో కలిసి సంస్థను కాపాడుకునే పోరాటాలు చేస్తామని, ఇది తమ విధానమని అన్నారు. ఎల్ఐసి ప్రీమియం లపై జిఎస్టి తొలగించాలని, ఎల్ఐసి పొదుపు మొత్తాలకు పాలసీదారులకు ప్రత్యేక ఆదాయపు పన్ను రాయితీలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బీమా రంగంలో 100% ఎఫ్ డి ఐ ఆలోచన, బీమా చట్టాల సవరణ బిల్లు ఆలోచన విరమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం తాము జూలై 9 న దేశ వ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు



75 ఏండ్లు నిండిన సీనియర్లను, కడప డివిజన్ యూనియన్ సంస్థాపక నాయకులను – ఖాదర్బాషా, శంకర్రావు, చంద్రశేఖర్ రెడ్డి, ఎఆర్ఎస్ బాబు, గంగయ్యలను గౌరవంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు సుధీకర్, అక్బర్ బాషా, వసుప్రద, అయ్యవారు రెడ్డి, వారిజాతమ్మ, కెసిఎస్ రాజు, అమీనా పర్వీన్, రత్న కిషోర్, కుమార్, శశికళ, గౌస్, చిన్నయ్య, సాదక్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి, బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనసన్మానం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** ఇటీవల జరిగిన పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం రామేశ్వరం మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రామచంద్రారెడ్డి అధ్యక్షతన వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు యమ్. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ. బాలఅంకిరెడ్డి వెంకటాపురం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుని మరియు మండల విద్యాశాఖ అధికారిగా విశేష సేవలందించడమేకాక, పాఠశాలలో ఎన్నో సంవత్సరములు గా ఉన్న సత్రాన్ని తొలగించేందుకు చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. ఇప్పుడు పాఠశాలలో విద్యార్థులకు మంచి క్రీడా స్థలము సమకూరిందని, మండల విద్యా శాఖ అధికారిగా ఆయన ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ఎస్ఎంసి కమిటీలను ఎన్నుకొనడం, టిఐఎస్ మరియు ఉపాధ్యాయుల బదిలీలలో మండలంలోని ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు చూరగొని వ్యక్తి అని కొనియాడారు. పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయుడు పుల్లయ్య ఉపాధ్యాయునిగా, సంఘ నాయకునిగా మండల ఉపాధ్యాయులకు సేవలందించడంతోనే త్వరగా పదోన్నతి లభించింది నది అని ఎవ్వరి సేవ వృధా కాదని అందుకు నిదర్శనం పుల్లయ్య అని తెలిపారు. రామేశ్వరం పాఠశాల నుండి బదిలీ పై వెళ్లిన శ్రీమతి సదా లక్ష్మి దేవి మరియు వేణు గోపాల్ పాఠశాల లో తక్కువ కాలం పనిచేసినా విద్యార్థులకు చక్కగా బోధించి విద్యార్థుల, గ్రామ ప్రజల మన్ననలు పొందారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం పిఎస్ హెచ్ఎం జయరాములు, రాజ, వెంకట్రామిరెడ్డి, కె. జె. ప్రవీణ్ కుమార్, యమ్. సి.గురయ్య, శరత్ రాంప్రసాద్, ఎంటిఎస్ రామబ్రహ్మం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి ప్రగాఢ సంతాపం




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** మంగళవారం కడపలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో (ఇందిరాభవన్)మీడియాను ఉద్దేశించి ఎన్.డి. విజయజ్యోతి మాట్లాడుతూ, హైదరాబాద్ సమీపంలోని సిగాచి ఫార్మాస్యూటికల్ యూనిట్లో జరిగిన భారీ పేలుడులో 42 మంది ప్రాణాలు కోల్పోయిన (మరణాల సంఖ్య పెరిగే అవకాశముంది) దుర్ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు తక్షణమే న్యాయం చేయాలని, ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లింపులతో పాటు బాధ్యత వహించాల్సిందిగా ఆమె డిమాండ్ చేశారు. రబీ సీజన్లో ధాన్యం సరఫరా చేసిన 46,000 మంది కౌలు రైతులకు రూ.1000 కోట్ల బకాయిల చెల్లింపులు వెంటనే విడుదల చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా రబీ సీజన్లో ధాన్యం సరఫరా చేసిన సుమారు 46,000 మంది కౌలు రైతులకు రూ.1000 కోట్లకు పైగా బకాయిలు ప్రభుత్వం ఇప్పటికీ విడుదల చేయకపోవడం చాలా బాధాకరమని విజయజ్యోతి పేర్కొన్నారు. “విత్తనాల కోసం అప్పులు చేసి, ధాన్యం తాకట్టు పెట్టిన రైతులకు ఇప్పటికీ చెల్లింపులు అందకపోవడం దారుణం. తక్షణమే అన్ని బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# ఇంజినీరింగ్ ప్రవేశాలకు 17 నుంచి కౌన్సెలింగ్

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ ఏ పి సి ఈ టి కౌన్సెలింగ్ ఈ నెల 17 నుంచి ఆగస్టు 2 వరకు జరగనుంది. రెండు విడతలు నిర్వహించాక మూడో విడతపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ఆగస్టు 4 నుంచి తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలోపే తొలి విడత పూర్తి చేయనుంది. ఆ తర్వాత ఆగస్టు 10 నుంచి రెండో విడత నిర్వహించే అవకాశముంది. అలాగే ఈసెట్ మొదటి విడత కౌన్సెలింగ్ జులై 9 నుంచి 22 వరకు చేపట్టనుంది.

# ఘనంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ మంచూరు నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ కడప ప్రధాన కార్యాలయం నందు ఆ బ్యాంకు చైర్ పర్సన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బ్యాంకు ఉద్యోగులు, అభిమానుల మధ్య మంగళవారం ఘనంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టడం జరిగింది. అనంతరం బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని కడప రెడ్ క్రాస్ సొసైటీ వారు నిర్వహించగా 36 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగులు హాజరై రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయటం తనకు ఎంతగానో ఆనందాన్నిచ్చిందని కొనియాడారు. ఉద్యోగులకు న్యాయపరంగా రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు తప్పకుండా కల్పిస్తానని అలాగే బ్యాంకు అభివృద్ధికి ప్రతి ఉద్యోగి పాటుపడాలని రుణాలు ఇవ్వడంతో పాటు సకాలంలో రికవరీ తప్పకుండా చేయాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు నారాయణరెడ్డి చైర్మన్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ. చైర్మన్గా పదవి బాధ్యతలు తీసుకున్న అతి తక్కువ కాలంలోనే ఉద్యోగులకు సంబంధించి గత రెండు సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న పర్ఫామెన్స్ లింక్ ఇన్సెంటివ్ మంజూరు చేసినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మినిమం స్కేల్ కూడా తీసుకోకుండా కొన్ని సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం వారు చెల్లించే విధంగా కనీస వేతనం మంజూరు చేయడం జరిగిందని అలాగే ఉద్యోగులకు ఇన్సూరెన్స్ సదుపాయం కూడా రెండున్నర లక్షల నుండి 5 లక్షల రూపాయలకు పెంచాలని అందులకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు బ్యాంక్ అభివృద్ధికి చైర్మన్ ఇచ్చే ప్రతి అంశాన్ని తూచా తప్పకుండా పాటించి ప్రతి ఒక్క ఉద్యోగి బ్యాంక్ అభివృద్ధికి పాటుపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ రాజామణి, డీజీఎం ప్రతాపరెడ్డి, అలాగే ఇతర సీనియర్ అధికారులు బ్యాంకు సిబ్బందితోపాటు బ్యాంకు, ట్యాక్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యా సంవత్సరం మొదలైన ప్రారంభం కానీ డిగ్రీ అడ్మిషన్లు నోటిఫికేషన్

### తక్షణమే డిగ్రీ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల చేయాలి
### పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్పటికీ ఇంతవరకు డిగ్రీ అడ్మిషన్ల నోటిఫికేషన్ ఉన్నత విద్యా మండలి విడుదల చేయలేదని తక్షణమే విడుదల చేసేటట్లు చర్యలు చేపట్టాలని పిడియస్ యు రాష్ట్ర అధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు.మంగళవారం పిడియస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో మాట్లాడుతూవిద్యార్థులుకు ఇంటర్ ఫలితాలు విడుదలై రెండున్నర నెల పూర్తి అయి,ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల చేసి నెలకు వస్తున్న ఇంతవరకు ఉన్నత విద్యా మండలి అధికారులు విడుదల చేయడంలో జాప్యం జరుగుతుందని, ప్రతి ఏటా మే జూన్ లో ప్రక్రియ ప్రారంభించి జూలైలో మొదటి వారంలో సంవత్సరం తరగతులు ప్రారంభించే వారిని, ప్రక్కన ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే మూడు దశలల్లో ప్రక్రియ పూర్తయిందని, కావున ఉన్నత విద్యా మండలి అధికారులు జోక్యం చేసుకొని విద్యార్థులకు న్యాయం చేసే విధంగా త్వరగా డిగ్రీ అడ్మిషన్ల షెడ్యూల్ ను ప్రారంభించే దానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా నాయకులు మహేష్, కార్తీక్ పాల్గొన్నారు.

# నీలపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

### సబ్సిడీ పైన జింక్ సల్ఫేట్, జిప్సం : వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పొలం పిలుస్తుంది కార్య క్రమంలో భాగంగా మంగళవారం నీలాపురం, దాసరిపల్లె గ్రామాలలో నిర్వహించడం జరిగిందని ఏవో అమర్నాథ్ రెడ్డి తెలిపారు.ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ జూన్ ఒకటో తారీకు నుంచి మొదలైందని ప్రస్తుతం సబ్సిడీ పైన 250క్వింటాళ్లు జీలగ విత్తనాలు మరియు 200 క్విం టాళ్లు జనుము విత్తనాలు రైతులకు సరఫరా చేశామని, కేసీ కెనాల్ కు నీళ్లు వచ్చే అవకాశం ఉన్నందువలన వరి పంట వేసే రైతులకు ఈ విత్తనాలు అందించాము వరి వేసే రైతులకు రాబోయే రోజుల్లో 50% సబ్సిడీతో జింక్ సల్ఫేట్ అందిస్తామని మరియు సమస్యాత్మకమైన భూములు ఉన్న రైతులు పప్పు దినుసులు మరియు నూనె పంటలు సాగు చేసే రైతులకు సబ్సిడీ పైన జిప్సం అందిస్తామని కావాల్సిన రైతులు స్థానిక రైతు సేవా కేంద్రంలో సిబ్బందిని సంప్రదించాలని తెలియజేసినారు, ప్రస్తుతము మండలంలో మూడు వేల ఎకరాలు మొక్కజొన్న సాగు అయిందని పంట సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉందని ముందస్తు చర్యలో భాగంగా ఎకరాకు 8 లింగాకర్షణ బుట్టలు పెట్టుకొని పురుగు ఉధృతిని తెలుసు కొని కార్బోహపురం 3జి గూలికలను మొక్కజొన్న యొక్క సుడిలో వేసుకోవాలని రైతులకు ఏవో సూచించారు. త్వరలో ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే అన్నదాత సుఖీభవ పథకంలో ఎవరైనా ఇంకా ఈ కేవైసి వేయకుండా సాంకేతిక సమస్యలు ఉంటే రైతు సేవా సేవా కేంద్ర పరిధిలో ఉండే సిబ్బంది తెలియజేయాలని రెండో విడతలో రైతుకు లబ్ధి చేకూరే విధంగా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయ సిబ్బంది గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ సమీరా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పని సరి

### ఎంఈఓలు పద్మలత, రవిశంకర్, భాస్కర్
### ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి




**దువ్వూరు, మేజర్‌న్యూస్:** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని మండల విద్యా శాఖాధికారులు పద్మాలత, భాస్కర్, చాపాడు ఎంఈఓ రవిశంకర్, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డిలు కొనియాడారు. మంగళవారం దువ్వూరు మండలం ఏకోపల్లె గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యా యులుగా పనిచేస్తున్న చిరిపిరెడ్డి వీరారెడ్డి పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్ర మైన దువ్వూరులోని వివి స్వామి కళ్యాణ మండపం నందు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పదవి విరమణ చేస్తున్న వీరారెడ్డి విద్యావ్యవస్థలో వృత్తినే దైవంగా భావించి నిబద్ధతతో అంకిత భావంతో 41 సంవత్సరాలుగా పని చేసి పదవీ విరమణ పొందారన్నారు. మండలంలో పలు గ్రామాల్లోని స్కూల్లలో విద్యార్థులకు విద్యాబోధన చేసి ఉన్నత స్థాయికి చేర్పించారని కొనియాడారు. వీరారెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కూడా లభించింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ లు సుబ్బారెడ్డి, దువ్వూరు సర్పంచ్ మాజీ ఎంఈఓ చెన్నా రాయుడు,మండలంలోని ఉపాధ్యాయులు, బంధుమిత్రులు పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# బోధనేతర సిబ్బందికి ఓరియంటేషన్ ప్రోగ్రాం



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** స్థానిక ఎస్కేఆర్అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల నందు ఈరోజు ఎన్ఆర్సి పరిధిలోని ఏడు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లకు మరియు బోధనేతర సిబ్బందికి పరిపాలన సంబంధిత రికార్డుల నిర్వహణ మెలకువలను డాక్టర్ డి.నాగలింగారెడ్డి ఆర్జెడి కడప వారి ఆధ్వర్యంలో జరిగిందని ప్రిన్సిపల్ డాక్టర్ వి .సలీం భాషా గారు ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి రిసోర్స్ పర్సన్స్ గా శ్రీ విజయ్ కుమార్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మరియు శ్రీ కె శివ ఆంజనేయులు సూపరిండెంట్ ఆర్ జె డి ఆఫీస్ కడప వారు అనేక సందేహాలను నివృత్తి చేశారు. ఆర్జెడి డాక్టర్ నాగలింగారెడ్డి గారు ప్రిన్సిపాల్ లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతినెల ఐదవ తేదీల లోపల ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ ముఖ హాజరు పట్టి నివేదికను సమర్పించవ లెనని, క్లాసుల టిఎల్పి అప్లోడింగ్ ప్రక్రియను, విద్యార్థుల రోజువారి హాజరు విధానమును, పరీక్షా ఫలితాలు ఈ విద్యా సంవత్సరం 2025-2026 సంబంధించిన అడ్మిషన్ల గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఈఎన్ఆర్సి పరిధిలోని ఏడు కళాశాలలు అయిన ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కడప, ఎర్రగుంట్ల, మైదుకూరు, పెండ్లిమర్రి, వేంపల్లి, పోరుమామిళ్ల మరియు పులివెందుల మహిళా డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్‌ను మరియు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మదనపల్లె రచయితల సంఘం (మరసం) స్థాపకులు మల్లెల గురవయ్య

### నేడు మల్లెల గురవయ్య జయంతి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మల్లెల గురవయ్య తెలుగు కవి, రచయిత. అతను విభిన్న సాహిత్య ప్రక్రియలు చేపట్టి, ఎందరి చేతనో ప్రశంసలు పొంది, ఎందరికో మార్గదర్శకులయ్యాడు.

**జీవిత విశేషాలు :** అతను నెల్లూరు జిల్లా, పిగిలం గ్రామంలో 1939, జూలై 2న జన్మించాడు. ఇతడు మదనపల్లె బి.టి.కళాశాలలో తెలుగు శాఖ అధిపతిగా పనిచేశాడు. మదనపల్లె రచయితల సంఘం (మరసం) ను స్థాపించి దానికి అధ్యక్షుడిగా కొనసాగాడు.

**రచనలు :** శ్రీ సీతారామరాజీయము, అగ్నిపరశు, శ్రీ వేంకటేశ విలాసము, శ్రీ శివానంద సరస్వతి వైభవము, తిరుమల మాహాత్మ్యము, సద్గురువాణి, శ్రీ రామకృష్ణ కర్ణామృతము - 1985-86. అతను కవిత్వం చాలావరకు సంప్రదాయబద్ధం. అతను ఏ ప్రక్తియను చేపట్టినా అందులో ప్రాచీన సంప్రదాయ ప్రభావంతో పాటు దైవభక్తి, దాన్ని మించిన దేశభక్తి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రచనల్లో కనిపిస్తుంది. 1991లో భార్యా వియోగం సందర్భంగా "సతీస్మృతి" అనే కరుణ రస భరిత గ్రంథం వెలువడింది. జంటకవిగా అతను "అగ్ని పరశు" అనే ఖండ కావ్యాన్ని మేడవరం వేంకట నారాయణ శర్మ గారితో కలసి రచించాడు. అతను షేక్ దావూద్ కృతులకు ఎంతో సంతోషించి అందులో గల సాహిత్యాన్ని కొంత చర్చింది "శ్రీ షిర్డీ సాయీ లీలా విభవము" అనే పేర రచించాడు.

**మరణం**

ఇతడు 2016, మార్చి 22న మదనపల్లెలో మరణించాడు.

# పదునైన వర్షాలు కురవలేదు

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** ఈ ప్రాంతంలో నైరుతి రుతుపవనాలు భూఉపరితల ద్రోణిప్రభావంతో మంగళవారం రాత్రి చిన్నపాటి వర్షం ప్రారంభమైంది ఉదయం నుండి ఆకాశం మేఘావృతమై ఉన్న పదునైన వర్షం కురవడం లేదు నైరుతి రుతుపవనాలు ఉపరితల ద్రోణి బలపడితే తప్ప మంచి వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ నిపుణుల సమాచారంఈఏడు ఖరీఫ్ సీజన్ వర్షాలు ఏ విధంగా కురుస్తాయో తెలియని పరిస్థితి రైతుల్లో నెలకొని ఉంది ఇప్పటికే బీడు భూములలో సేద్యపు పనులు చేసుకుని ఈ సీజన్ కు అనువైన పంట సాగు చేసేందుకు రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు జూన్ నెల ముగిసి జూలై నెల ప్రారంభం కావడంతో మంచి వర్షాలు కురుస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం భూమిలో తేమ శాతం లేకపోవడంతో ఒక పదునైన వర్షం కురిసిన తర్వాత మళ్లీ కురిసే వర్షాలకు మినుము కంది పంట సాగు చేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు ఆ తర్వాత జొన్న పంట సాగు చేస్తారు చాలామంది రైతులు వర్షాధారంగానే పంటలు సాగు చేస్తూ వస్తున్నారు పకృతి కరుణిస్తే తప్ప రైతులు పంట సాగు చేయలేని పరిస్థితులు ఉన్నాయి

సూర్య
www.suryaa.com
బుధవారం
02 జూలై 2025

# రైతులను మోసగించిన శనగల వ్యాపారస్తులు

### శనిగల డబ్బులు ఇప్పించండి
### డిప్యూటీ తాసిల్దార్ జ్యోతికి వినతి పత్రం – కోగటం రైతులు



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మా న్యాయం చేయండి మోసపోయాం వ్యాపారస్తుల నుంచి మాకు శనిగల డబ్బులు ఇప్పించండి అంటున్న కోగటం రైతులు, మండల పరిధిలోని కోగటం గ్రామంలో రైతుల నుంచి శనగలు తీసుకొని వ్యాపారస్తులు డబ్బులు ఇవ్వలేదని డిప్యూటీ తాసిల్దార్ జ్యోతికి మంగళవారం వినతి పత్రం అందించిన రైతులు, ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కోగటం గ్రామానికి చెందిన ఎకిన్ భాష సతీష్ జిలాని అనే వ్యక్తులు శనిగల వ్యాపారం చేసేవారని, కోగటం పరిసర ప్రాంతాల రైతులు వారిని నమ్మి శనిగలు వారికీ వేశామని అయితే మొదట్లో శనగలు వేసిన రైతులకు బాండ్లు ఇచ్చి డబ్బులు తర్వాత ఇస్తామని చెప్పారని దాంతో వారిని నమ్మి వెళ్లిపోయామన్నారు తర్వాత రైతులు వెళ్లి మా డబ్బులు ఇవ్వాలని అడగగా తర్వాత ఇస్తామని ఆలా కాలయాపన చేశారన్నారు అని అన్నారు, ఇప్పుడు నాలుగు సంవత్సరాలు పూర్తయిందని రైతులు వెళ్లి డబ్బులు ఇవ్వాలని నిలదీయగా ఏకంగా డబ్బులు లేవు మేము ఇవ్వలే మంటూ రైతులపైనే దౌర్జన చేస్తున్నారని వాపోయారు చుట్టుపక్కల గ్రామాల రైతులకు దాదాపు 6 కోట్ల రూపాయలు ఎగ్గొట్టడంతో రైతులు ఆవేదన వ్యక్తపరిచారు. ఎంతో కష్టపడి పంటలు పండించి పండిన పంటను అమ్ముకొనగా ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకపోగా రైతులపైకే దుర్జనానికి దిగుతున్నారని దీనిపై అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు,

## ప్రజలు సైబర్ నేరాలు మరియు ట్రాఫిక్ పై అవగాహన కలిగిఉండాలి..!

### రూరల్ సీఐ నాగభూషణ్ – రూరల్ ఎస్సై శ్రీకాంత్...



**బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రజలు సైబర్ నేరాలు అదేవిధంగా ట్రాఫిక్ పై అవగాహన కలిగిఉండాలి అని రూరల్ సీఐ నాగభూషణం ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. బద్వేల్ మండలం బాలయపల్లి గ్రామము %బాజ% కాలనీ నందు మంగళవారం ప్రజలతో బద్వేల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగాభుషణ్ మరియు బద్వేల్ రూరల్ ఎస్సై. శ్రీకాంత్ గ్రామస్తులను సమావేశపరిచి ప్రస్తుతం ప్రజలు సైబర్ నేరాలు అదేవిధంగా ట్రాఫిక్ అవగాహన ఉండాలని ప్రధాన రహదారి పక్కనే నివసించేవారి ఇళ్లలోదొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువగాఉన్నందున జాగ్రతగా ఉండాలనిఅన్నారు, గ్రామాలలో ఏవైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న విషయం మీకు తెలిసిన వెంటనే సమాచారం ఇవ్వాలని మరి సందర్భంగా తెలిపారు. ఈ మధ్యకాలంలో వచ్చిన వెంటనే సైబర్ నేరగాలు అమాయక ప్రజలను పొలంలో వేసుకొని వారి సంబంధించిన బ్యాంకు ఖాతాలోని డబ్బులు దొంగలిస్తున్నారు కాబట్టి అలాంటి వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసిన వారి మాయలో పడి డబ్బులు పోగొట్టుకున్న అప్రమత్తంగా యువత మత్తుపదార్థాలు (డ్రగ్స్ ) బారిన పడకుండా తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలన్నారు అదేవిధంగా గ్రామాలలో ఎక్కడైనా మత్తు పదార్థాలు అమ్మకాలు చేపట్టి తమ దృష్టికి తేవాలని వారి పేర్లు గోపిగా ఉంచుతామన్నారు. అనంతరం ట్రాఫిక్ నియమాలపై పై అవగాహన కల్పించడమైనది. ముఖ్యంగా గ్రామములో ఎటువంటి సమస్యలు తలెత్తినను ఎటువంటి తగాదాలు పడకుండా పోలీస్ వారిని సంప్రదించి సమస్యలు పరిష్కారం చేసుకోగలరని వారికి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## 250 గ్రాముల గంజాయి పట్టివేత



సింహాద్రిపురం క్రైమ్, మేజర్ న్యూస్ : సింహాద్రిపురం – పార్నపల్లి రోడ్ నందు గల సాయిబాబా గుడి దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా పార్నపల్లి వైపు నుండి వస్తున్న ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా వ్యవహరించడంతో, సదురు ముగ్గురు వ్యక్తులను సింహాద్రిపురం పోలీసులు అనుమానించి వారిని తనిఖీ చేయగా వారి వద్ద 250 గ్రాములు గంజాయి దొరికినట్లు సింహాద్రిపురం ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక ముఖంగా తెలియజేస్తూ 250 గ్రాముల గంజాయి నిన్నటి దినం అనగా 30.06.2025 వ తేదీన సాయంత్రం 5.30 గంటల సమయంలో సింహాద్రిపురం ఎస్సై మరియు తన సిబ్బంది తోటి సింహాద్రిపురం – పార్నపల్లి రోడ్ నందు గల సాయిబాబా గుడి దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా పార్నపల్లి వైపు నుండి వస్తున్న ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా వ్యవహరించడంతో, సదురు ముగ్గురు వ్యక్తులను సింహాద్రిపురం పోలీసులు అనుమానించి వారిని తనిఖీ చేయగా వారి వద్ద 250 గ్రాములు గంజాయి దొరికింది. దీనిపై సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి సదురు ముగ్గురు వ్యక్తులని రిమాండ్‌కు పంపడమైనది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ డాక్టర్స్ డే వేడుకలు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల లోని మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలోని బ్రయాన్స్ హాస్పిటల్ నందు అంతర్జాతీయ డాక్టర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మౌనిక రెడ్డి, డాక్టర్ చిత్తా అమితారెడ్డి, డాక్టర్ ఆనంద్ లు కేక్ కట్ చేసి, అనంతరం హాస్పటల్ సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రంగసముద్రం సర్పంచి చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, మండల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, ఓఎల్ఎఫ్ ప్రధానోపాధ్యాయురాలు చిత్తా ఆరోగ్య రాణి వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో వైద్యుల సేవలు వెలకట్ట లేనివని, హర్నిశలు వైద్య సేవలు అందించటం ముఖ్యంగా బ్రయాన్స్ హాస్పిటల్ వైద్యులు ఉచిత వైద్య శిబిరాలలో పాల్గొనడం వంటి సేవలు అందిస్తున్నారని, వీరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా యువజన కార్యవర్గ సభ్యులు జగదీష్, మహబూబ్ బాషా బ్రయాన్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యుత్ అధికారుల ఆగడాలు మితిమీరాయని , ప్రతి పనికి డబ్బులు వసూలు చేస్తున్నారన్న విషయం నా దృష్టికి వచ్చిందని డబ్బులు వసూలు చేసే అధికారులను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నియోజకవర్గంలోని రైతులు ప్రభుత్వానికి చెల్లాలించాల్సిన చలానా మాత్రమే చెల్లించాలని అధికారులుగాని మండల సిబ్బంది గాని పని కోసం లంచం అడిగితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లండని లేదా తన దృష్టికి తీసుకురావాలని పత్రికా ముకంగా తెలిపారు.విద్యుత్ కనెక్షన్, ట్రాన్స్ఫారం ఏ పని కావాల్సి వచ్చినా లంచం ఇవ్వద్దని పని తొందరగా చేస్తారని రైతులు కుడా అధికారులకు లంచం ఇవ్వోడం నేరమే నన్నారు. విద్యుత్ అధికారులు రైతుల నుండి ఏ ఒక్క రూపాయి తీసుకున్నట్లు తెలిసిన వారిని వదిలిపెట్టేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు.

## ఘనంగా డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్య నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి 55వ జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవారం బద్వేల్ లోని ఆయన నివాసంలో నియోజకవర్గం లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసానికి భారీగా తరలివచ్చి పూలమాలలు, శాలువాలు కప్పి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తో కలిసి టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటుచేసిన 55 కేజీల కేక్ కట్ చేశారు అనంతరం మంచూరు సూర్యనారాయణ రెడ్డికి కేకు తినిపించి రితీష్‌రెడ్డి, విజయమ్మలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా కూడా టిడిపి శ్రేణులు కార్యకర్తలు మంచూరు సూర్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయా ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు దేవాలయాలలో ఆయన పేరు మీద ప్రత్యేక పూజలను నిర్వహించారు ప్రజలకు అన్నదానం చేశారు బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను అందజేశారు కొంతమంది అభిమానులు రక్తదానం చేశారు అట్లూరు మండలంలోని ఎస్ వెంకటాపురం లో నూతనంగా వెలసిన లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సూర్యనారాయణ రెడ్డి పేరు మీద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకుడు జెసిబి సుబ్బారెడ్డి ,కృష్ణారెడ్డి లు ఎస్ వెంకటాపురం లోని టిడిపి కార్యాలయంలో భారీ ఎత్తున సూర్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి నిర్వహించారు ఈ కార్యక్రమంలో అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసుల రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, టిడిపి నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య, అమర్నాథ్ రెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, టిడిపి యువ నాయకుడు గురు ప్రసాద్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి ,కుప్పయ్య ,బొగ్గుల సుబ్బారెడ్డి, పుల్లారెడ్డి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో ఇళ్ళు కోల్పోయిన బాధితులకు త్వరగా ఇళ్ల స్థలాలు ఇవ్వండి

### సర్వ సభ్య సమావేశంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్




**చెన్నూరు, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారి రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్ళ కోల్పోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు ఇంకెప్పుడు ఇస్తారని త్వరగా ఇవ్వాలని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ రెవెన్యూ అధికారులను కోరారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ చీర్ల సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో ఇల్లు కోల్పోయి సంవత్సరాలు గడుస్తున్నా బాధితులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని అధికారులకు ఇప్పటికే పలు సార్లు సమావేశాల్లో విన్నవించామని అధికారులు వచ్చి స్థలాలు ఇస్తామని చెప్పి ఇంతవరకు బాధితులకు స్థలాలు కేటాయించలేదని ఇప్పుడైనా రెవిన్యూ ఉన్నత అధికారులు చొరవ తీసుకుని ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పాఠశాలలు, స్మశానాలు, గుడిల వద్ద పిచ్చి మొక్కల తొలగింపు పనులు చేపడితే ప్రజలకు ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు. అంతే కాకుండా ప్రజలకు, రైతులకు ఉపయోగం కలిగేలా మరిన్ని పనులు చేపట్టేలా ఉపాధి హామీ అధికారులు చొరవ చూపాలన్నారు. అలాగే సామాజిక ఆరోగ్య కేంద్రానికి చేయాల్సిన మిగిలిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సంబంధిత గుత్తేదారులకు సూచించారు.అలాగే కనపర్తిలో చేపట్టిన జగనన్న గృహ నిర్మాణాలకు డబ్బులు చెల్లించిన లబ్దిదారులకు ఇళ్ళు వేగవంతంగా పూర్తి చేయాలని ఇంకా ఏమైనా మిగిలిపోయి ఉంటే వాటిని త్వరగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు.మండల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసి ఎక్కడ ఏ సమస్య లేకుండా చూడాలన్నారు. జాతీయ రహదారి సమస్యలపై ఆయా శాఖ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా సమస్య పరిష్కరించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.బస్ షెల్టర్,డ్రైనేజ్ నిర్మాణాలకు మీరు పనులు చేయడానికి ఎప్పుడు వచ్చినా పార్టీలకు అతీతంగా అందరం సహకరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు, తహసీల్దార్ సరస్వతి,డిప్యూటీ ఎంపీడీవో సురేష్ బాబు,వైస్ ఎంపీపీ చిన్నా,కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూషన్ చైర్మన్ బుజ్జన్న,అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.